RNI.No. APTEL/2014/57702 ESTD: 1999 www.voodayam.com Postal Regd. No. GTR/117/2025-27






# వుదయం






గుంటూరు | 30-03-2026 సోమవారం | సంపుటి : 13 | సంచిక : 29 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Follow us on

## శాసన సభ చివరి రెండు రోజులు బిఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

# మైనింగ్‌పై మాటల ఫైరింగ్

### రెండో రోజూ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పై గురిపెట్టిన ప్రతిపక్షం

- గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వరకు పాదయాత్ర
- మంత్రి పొంగులేటిని భర్తరఫ్ చేయాలని డిమాండ్
- స్పీకర్ పోడియం ముందు నిరసన
- సిఎం, డిప్యూటీ సిఎం ఆగ్రహం
- ధరణి పేరిట హరీశ్ రావు సోదరులు, ఆయన మామ భూదోపిడీ : ముఖ్యమంత్రి
- కడియంపై నోరు జారిన కౌశిక్ రెడ్డి
- ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు
- నేడు బిల్లుల ఆమోదం తరువాత సభ వాయిదా







**హైదరాబాద్, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :** మైనింగ్ అక్రమాలపై రాష్ట్ర శాసన సభ అట్టుడికింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుటుంబీకులకు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేసి విచారణ కోరుతూ బీఆర్ఎస్ సభ్యులు చేపట్టిన నిరసన ఉద్రిక్తతకు దారి తీసింది. ఆదివారం అసెంబ్లీ ప్రారంభమైన వెంటనే మంత్రి పొంగులేటి లక్ష్యంగా ఆందోళన చేపట్టిన ప్రతిపక్ష సభ్యులు శాసన సభ కార్యకలాపాలకు అడ్డుపడ్డారు. మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మైనింగ్‌పై హౌస్ కమిటీ వేయాలని నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం ముందు బైఠాయించారు. దీంతో ఈ బడ్జెట్ సెషన్ సమావేశాలు ముగిసే వరకు ప్రతిపక్ష సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేయాలని శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు సస్పెన్షన్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ సమావేశాలు ముగిసే వరకు బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. సభలో

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన**

రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై సభా సంఘం వేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గళమెత్తారు. కేటీఆర్, హరీశ్‌రావు నేతృత్వంలో గన్‌పార్క్ వద్ద నిరసన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అసెంబ్లీకి కాలినడకన వచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సాగించిన అక్రమాలను తాము ఆధారాలతో సహా బయటపెట్టామన్నారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన ఇతర సంస్థలపై కఠిన చర్యలు తీసుకున్న ప్రభుత్వం, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ఎందుకు మౌనంగా ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పు చేయకపోతే విచారణకు భయమెందుకు? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేవలం సభా సంఘమే కాకుండా, మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. కీలకమైన బడ్జెట్ చర్చ జరగకుండా బీఆర్ఎస్ సభ్యులు అడ్డుతగలడం విచారకరం అని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు విమర్శించారు. మరోవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీ అవినీతిపై ప్రశ్నించినందుకే కాంగ్రెస్ ప్రభుత్వం స్పీకర్ ద్వారా తమను శాసన సభ నుంచి సస్పెండ్ చేసిందని బీఆ ర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. మంత్రి అవినీతిని ప్రశ్నించిన హరీశ్ రావు ఆయన బర్తరఫ్ కు డిమాండ్ చేసినందుకే.. సస్పెండ్ చేస్తారా అంటూ నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్ అనంతరం సభ నుంచి బయటకు వస్తూ నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. సస్పెండైన హరీశ్ రావు, కేటీఆర్, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్ సహా ఎమ్మెల్యేలు నిరసనలో పాల్గొన్నారు.

మిగతా 2లో

## సోలార్ వినియోగంలో ఆదర్శంగా నిలవాలి

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణను హరిత శక్తి సామర్థ్య రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన "మోడల్ సోలార్ విలేజ్" కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కోరారు. ఆదివారం అసెంబ్లీ హాల్లో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆయన వ్యక్తిగతంగా లేఖలు అందజేశారు. ప్రతి ప్రజాప్రతినిధి తన సొంత గృహంలో 2కి.వా గ్రిడ్-కనెక్టెడ్ సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్‌నుఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల్లో సౌర విద్యుత్ పట్ల అవగాహన కల్పించాలంటే ముందుగా నాయకులే ఆదర్శంగా నిలవాలన్న ఆయన తద్వారా నివాస ప్రాంతాలను విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలుగా మార్చవచ్చని ఆకాంక్షించారు. ఈ విధానంతో గృహ విద్యుత్ ఖర్చులు తగ్గడమే కాకుండా, రాష్ట్ర హరిత శక్తి గ్రిడ్‌కు గణనీయమైన సహకారం అందుతుందని వివరించారు. ఆసక్తి గల ప్రజాప్రతినిధులు తమ నివాస చిరునామా, తాజా విద్యుత్ బిల్లు ప్రతులను ఖైరతాబాద్‌లోని టీజీ రెడ్ కో కార్యాలయంలో అందజేయాలని కోరారు. వీటి ఆధారంగా సాంకేతిక బృందం సర్వే నిర్వహించి ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను పూర్తి చేస్తుందని తెలిపారు. కార్బన్ న్యూట్రాలిటీ సాధన, శక్తి-సమృద్ధ తెలంగాణ నిర్మాణంలో ఈ నిర్ణయం ఒక కీలక అడుగు అని భట్టి విక్రమార్క ఆ లేఖల్లో పేర్కొన్నారు.

## కన్నవారి బిల్లుకు

# ఆమోదం

### తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో మినహాయించి ప్రభుత్వమే వారి ఖాతాలో జమ చేస్తుంది

**హైదరాబాద్, మార్చి 29 (ఎంఎన్ఎస్) :** తల్లిదండ్రుల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి హెచ్చరిక జారీ చేసింది. ఆదివారం శాసనసభలో "తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, తల్లిదండ్రుల సహాయ పర్యవేక్షణ బిల్లు-2026"కు ఆమోదం లభించింది. ఎవరైనా ఉద్యోగి తన తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారి కనీస అవసరాలను విస్మరిస్తే, వారి మొత్తం జీతంలో 15 శాతం లేదా రూ. 10,000 (వీటిలో ఏది తక్కువైతే అది) కట్ చేసి నేరుగా తల్లిదండ్రుల ఖాతాలో జమ చేస్తారు. ఈ బిల్లు కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా.. ప్రభుత్వ రంగ సంస్థలు, గ్రాంట్-ఇన్-ఎయిడ్ పొందే సంస్థలు, ప్రైవేటు రంగ ఉద్యోగులకు కూడా వర్తిస్తుంది. వీరితో పాటుఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సర్పంచ్ లూ ఈ చట్టం పరిధిలోకి రావడం విశేషం.

**ఫిర్యాదు ఎవరికి చేయాలి?..**

నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రులు నేరుగా జిల్లా స్థాయిలో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి (జిల్లా కలెక్టర్)కు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు అందిన 60 రోజుల్లోగా విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ జిల్లా స్థాయి అధికారి తీర్పుపై అసంతృప్తి ఉంటే, 'వయోవృద్ధుల కమిషన్'లో అప్పీల్



చేసుకునే అవకాశం కూడా ఉంది. మారుతున్న జీవనశైలి కారణంగా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై, వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఒంటరివారవుతున్నారని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. "తల్లిదండ్రులు భారతీయ కుటుంబ వ్యవస్థలో విడదీయలేని భాగం. వారిని గౌరవంగా చూసుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత. ఈ చట్టం ద్వారా ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెరగడమే కాకుండా, సమాజంలో ఒక మంచి మార్పు వస్తుందని ఆశిస్తున్నాం," అని ప్రభుత్వం పేర్కొంది. తల్లిదండ్రుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారికి ఈ బిల్లు ఒక గుణపాఠం అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నేడు, రేపు భారీ వర్షాలు

**ఉత్తర, పశ్చిమ, మధ్య దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మారనున్న వాతావరణం**

**హైదరాబాద్, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :** ఎండ వేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు చెప్పింది. నేడు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బలమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో ఉత్తర, పశ్చిమ, మధ్య దక్షిణ తెలంగాణ జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారిపోతుందనీ, హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో వడగండ్ల వాన, బలమైన గాలులు వీచే ప్రమాదముందని వివరించింది. ఈ నేపథ్యంలో అకాల వర్షాలతో పంట నష్టం కలగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. కోత దశలో ఉన్న పంటలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

మిగతా 2లో

## గో సంరక్షణకు ప్రణాళికలు

### పీపుల్ ఫర్ యానిమల్స్ బృందంతో భేటీలో సిఎం



**హైదరాబాద్, మార్చి 29 (ఎంఎన్ఎస్) :** తెలంగాణలో గోవుల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పక్కా ప్రణాళికలు రూపొందించిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎన్కేపల్లిలో అత్యాధునిక సౌకర్యాలతో విశాలమైన ప్రదేశంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయాన్నిఈ సందర్భం గా గుర్తు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ముఖ్యమైన ఆలయాల సమీపంలో కూడా గోశాలల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి నట్లు తెలిపారు. ప్రముఖ జంతు హక్కుల కార్యకర్త, పీపుల్ ఫర్ యానిమల్స్ అధ్యక్షురాలు మేనకా గాంధీ, ఆమె బృందం సీఎం రేవంత్ రెడ్డిని ఆదివారం అసెంబ్లీ సమావేశ హాలులో భేటీ అయ్యారు.

మిగతా 2లో

# అమెరికాకు 3 బి. డాలర్ల నష్టం

**వుదయం డెస్క్, మార్చి 29 :** ఇరాన్‌తో యుద్ధం అమెరికా సైనిక ఆస్తులకు గణనీయమైన నష్టాన్ని కలిగించిందని ది వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక పేర్కొంది. మొదటి మూడు వారాల్లోనే నష్టాలు, మరమ్మతుల విలువ 1.4 బిలియన్ డాలర్ల నుంచి 2.9 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని అంచనా. మధ్యప్రాచ్యం అంతటా అమెరికా, దాని మిత్ర దేశాల మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్ దాడుల వల్లే ఈ నష్టం ఎక్కువగా జరిగిందని భావిస్తున్నారు. వైట్ హౌస్‌కు పంపిన 200 బిలియన్ డాలర్ల అదనపు వ్యయ అభ్యర్థన ప్రతిపాదనలో పెంటగాన్ ఈ నష్టాలకు లెక్కలు చూపనుంది.

**యుద్ధ విమానాల నష్టాలు**

అత్యంత విలువైన నష్టాలలో అధునాతన యుద్ధ విమానాలు కూడా ఉన్నాయి. మార్చి 1న, కువైట్‌కు చెందిన ఒక ఎఫ్/ ఎ-18 విమానం పొరపాటున మూడు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ విమానాలను కూల్చివేసింది, అయినప్పటికీ సిబ్బందిలోని ఆరుగురు సురక్షితంగా బయటపడ్డారు. ప్రతి జెట్ విమానం విలువ సుమారు 100 మిలియన్ డాలర్లని అంచనా. మార్చి 19న ఒక ఎఫ్-35ఎ లైట్నింగ్ 2 కూడా అత్యవసరంగా ల్యాండ్ అయింది, తాము ఆ విమానాన్నే లక్ష్యంగా చేసు



కున్నామని ఇరాన్ పేర్కొంది. ప్రతి ఎఫ్-35ఎ విమానం విలువ సుమారు 82.5 మిలియన్ డాలర్లు.

**టాంకర్లు - సిబ్బంది నష్టాలు..** ఈ సంఘర్షణ గగనతల ఇంధన సరఫరా కార్యకలాపాలను కూడా ప్రభావితం చేసింది. ఇరాక్‌పై గగనతలంలో మరో ట్యాంకర్‌ను ఢీకొన్న తర్వాత ఒక కెసి-135 స్ట్రాటోట్యాంకర్ కూలిపోయింది, ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించారు.దీనికి తోడు, సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌పై ఇరాన్ జరిపిన క్షిపణి దాడిలో ఐదు కెసి-135 విమానాలు దెబ్బతిన్నాయి. ఈ విమానం తయారీ నిలిచిపోయినందున, దీని స్థానంలో సుమారు 165 మిలియన్ డాలర్లు ఖర్చయ్యే కెసి-46 పెగాసస్ విమానాలను తీసుకువచ్చే అవకాశం ఉంది.

**డ్రోన్ల సముదాయంపై దాడి..** మానవరహిత వైమానిక వ్యవస్థలు పదేపదే నష్టాలను చవిచూశాయి. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి డజనుకు పైగా ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు ధ్వంసమయ్యాయి. వీటిలో కనీసం ఎనిమిది ఇరాన్ క్షిపణుల దాడికి గురై కూలిపోగా, మూడు నేలమీద ధ్వంసమయ్యాయి, ఒకటి పర్షియన్ గల్ఫ్ దేశం కూల్చివేసింది. ప్రతి ఎంక్యూ-9 డ్రోన్ ఖరీదు కనీసం 16 మిలియన్లు కాగా, కొత్త ఎంక్యూ-9బి వేరియంట్ల ధర సుమారు 30 మిలియన్లుగా ఉంది.

మిగతా 2లో

## అమెరికన్ క్యాంపస్‌లు లక్ష్యంగా

# చేసుకుంటాం : ఇరాన్

**వుదయం డెస్క్, మార్చి 29 :** రెండు ఇరానియన్ విశ్వవిద్యాలయాలపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు జరిపిన నేపథ్యంలో, మధ్యప్రాచ్యంలోని అమెరికన్ విశ్వవిద్యాలయ ప్రాంగణాలు ప్రతీకార చర్య లను ఎదుర్కోవచ్చని ఇరాన్ ఇస్లా మిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) హెచ్చరిక జారీ చేసింది.

**క్యాంపస్‌లపై దాడుల ముప్పు..** ఇరాన్ మీడియా విడుదల చేసిన ఒక ప్రకటనలో, టెహ్రాన్‌లోని ఇరాన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీతో సహా విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల దాడులు జరిగాయని, ఈ దాడుల వల్ల భవనాలకు నష్టం వాటిల్లినప్పటికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఐఆర్‌జిసి పేర్కొంది. పరిస్థితి మరింత తీవ్రమైతే ఇరాన్ సరిహద్దులకు ఆవల కూడా ఇదే పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించిం ది. నిర్ణీత గడువులోగా వాషింగ్టన్ దాడులను అధికారికంగా ఖండించకపోతే, టెక్సాస్ ఏఅండ్‌ఎం విశ్వవిద్యాలయం, న్యూయార్క్ విశ్వవిద్యాలయం వంటి ఈ ప్రాం తంలో పనిచేస్తున్న అమెరి కా విశ్వవిద్యాలయాలు లక్ష్యంగా మారవచ్చని ఐఆర్‌జిసి ప్రత్యేకంగా హెచ్చరించింది. ముందుజాగ్రత్తగా సిబ్బంది, విద్యా ర్థులు, సమీప నివాసితులు అటు వంటి క్యాంపస్‌లకు దూరంగా ఉండాల ని అది సూచించింది. మధ్య ప్రా చ్యం అంతటా సంఘ ర్షణ విస్తరిం చే అవకాశంపై ఆం దోళనలు పెరుగుతున్న నేపథ్యంలో, ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ఈ ప్రకటన దానిని మరింత తీవ్రతరం చేస్తోంది.

# తమ్ముళ్లపై విచారణకు వెళ్దామా?

### సిట్టింగ్ జడ్జితో జరిపిద్దాం : సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

**హైదరాబాద్, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :** తన తమ్ముడు చేసిన అవినీతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హౌస్ కమిటీ విచారణకు సిద్ధమైతే తానూ తన తమ్ముడిపై హౌస్ కమిటీ విచారణకు సిద్ధం అని బీఆర్ఎస్ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు. హౌస్ కమిటీ వద్దు.. సీఐడీ విచారణ వద్దు.. ఇద్దరం కలిసి సిట్టింగ్ జడ్జితో విచారణకు వెళ్దామన్నారు. ఈ విషయంలో విచారణకు రేవంత్ రెడ్డికి దమ్ముందా అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీ అవినీతి కి పాల్పడిందని అందరికీ అర్థం అయిందని హరీశ్ రావు చెప్పారు, అందుకే ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిందని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి ఎదురు దాడి చేస్తోందన్నారని ఆరోపించారు. సమాధానం లేదు కాబట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వంలో అవినీతిని కౌశిక్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు కాబట్టే ఆయన్ను బెదిరిస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. అసెంబ్లీలో నోటితో చెప్పలేని భాష మాట్లాడిన రేవ[illegible]ంటీ ముందు



నిలబెట్టాలన్నారు. మంత్రి తప్పు చేశారని అందరికీ అర్థం అయిందన్నారు. మైనింగ్‌లో అవినీతిపై సీబీసీఐడి కాదు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలంటున్నామని హరీశ్ రావు అన్నారు. పొంగులేటి మంత్రిగా ఉంటే విచారణ సజావుగా సాగదన్న హరీశ్ రావు... అందుకే ఆయన్ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

మైనింగ్ అధికారులు మంత్రి పొంగులేటికి రూ. 28 లక్షల జరిమానా విధించారని చెప్పారు. కానీ ఆయన ఆ పెనాల్టీ కట్టలేదన్నారు. కనీసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చర్యలు తీసుకోలేదన్నారు. సభలో ఒక తప్పును కప్పి పుచ్చుకోవడానికి పది తప్పులు చేశారని హరీశ్ రావు చెప్పారు. 20 అంశాలపై విచారణ చేయించాలని స్పీకర్‌కు లేఖ ఇచ్చామనీ వీటిపైన సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలన్నారు. మైక్ కోసం నాలుగున్నర గంటల పాటు నిలబడ్డాము అయినా మైక్ ఇవ్వలేదని హరీశ్ అన్నారు. పొంగులేటిపై హౌస్ కమిటీ వేసే ధైర్యం మీకు లేదన్నారు. నేడుఉదయం తెలంగాణ భవన్ నుంచి తమ కార్యాచరణ ఉంటుందని అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై తమకు ప్లాన్ ఉందన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు

# [illegible] దూరం

- రేవంత్, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటే
- ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ పై చర్యలేవీ?
- కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ , మార్చి 29 (వుదయం ప్రతినిధి) :** ఫార్ములా



ఈ-రేసు కేసులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేతలు.. ఇప్పటివరకు కేటీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం కారణంగానే చర్యలు తీసుకోవడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. ఆదివారం కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ - బీజేపీ పొత్తు ఎప్పటికీ జరగదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు బీజేపీ ఎప్పుడూ దూరమే అని వెల్లడించారు. దాంతో పాటు వారసత్వ, కుటుంబ రాజకీయాలకు కూడా బీజేపీ దూరమే అని అన్నారు.

# ప్రభుత్వం అంటే మంత్రులేనా?

### మంత్రులకే తప్ప ఎమ్మెల్యేల నియోజవర్గాలకు నిధులు ఇవ్వకుండా ఎండగడుతున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వకుండా వివక్ష చూపుతోందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. కేవలం మంత్రుల నియోజకవర్గాలకు మాత్రమే బిల్లులు వస్తున్నాయని అన్నారు. ఆదివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం అంటే మంత్రులు మాత్రమే కాదని సొంత ప్రభుత్వాన్ని విమర్శించారు. తాము నిధుల కోసం మంత్రుల చుట్టూ తిరగాలా? అని సీరియస్ అయ్యారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు.. ప్రభుత్వం ఏం చేసినా ఖమ్మం జిల్లాకే వెళ్తున్నాయని టాక్ ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నట్లు.. తాము మా నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోకూడదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మునుగోడును అభివృద్ధి చేసుకుందాం అనుకుంటే ఎవరూ సహకరించడం లేదని మండిపడ్డారు. మరోవైపు.. మంత్రి ఉత్తమ్ కుమార్ [illegible] పథకాలను హుజూర్‌నగర్‌కు



తరలించుకుపోతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తోందన్న రాజగోపాల్ రెడ్డి.. నిర్ణయాలు, క్రమశిక్షణలో కరెక్ట్‌గా ఉందన్నారు. అయితే నియోజకవర్గాలకు కూడా నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల అభివృద్ధికి [illegible]



## దగదర్తిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

కావలి(దగదర్తి), మార్చి 29, వుదయం ప్రతినిధి: దగదర్తి మండలం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా చేపట్టారు. దగదర్తి మండల టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి రవీంద్ర నాయుడు ఆదేశానుసారం దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాలేపాటి లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల సీనియర్ నాయకులు కంచర్ల సునీల్, మాలేపాటి సుధాకర్ సూచనలతో తెలుగుదేశం పార్టీ నాయకులు,

కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి దగదర్తి మసీదు సెంటర్లోని జండా స్తూపం వద్దకు చేరి జై తెలుగుదేశం, జై జై తెలుగుదేశం, అనే నినాదాలతో హోరెత్తించారు. భారీగా బాణాసంచా పేల్చి, అనంతరం మాలేపాటి లోకేష్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి వచ్చిన పార్టీ శ్రేణులు అందరికీ 44 వసంతాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాలేపాటి లోకేష్ మాట్లాడుతూ 1982 మార్చి 29వ తేదిన స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగుజాతికి ఒక గుర్తింపు తెచ్చారన్నారు. నాడు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు నేడు దేశానికి దిక్సూచిగా మారాయని, కొంతమందికే పరిమితమైన రాజకీయం, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో సామాన్యుని చేరి, బడుగు బలహీనవర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయంగా ఎదగడానికి తెలుగుదేశం పార్టీ తోడ్పాటునిచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెపితే, చంద్రబాబు నాయుడు తెలుగువారి మేధస్సును ప్రపంచానికి పరిచయం చేశారు. ఎన్టీఆర్ ఏ ఆశయాలతో అయితే తెలుగుదేశం పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నారని, యువగళం పేరుతో పాదయాత్ర చేసి, ప్రజల కష్టసుఖాలు తెలుసుకొన్న నారా లోకేష్, ఎన్టీఆర్ స్ఫూర్తితో పనిచేస్తూ, టిడిపి కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి,

కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి అభివృద్ధి కార్యకర్తల సంక్షేమమే నా ధ్యేయం



### టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి, మార్చి 29, వుదయం ప్రతినిధి: కావలి అభివృద్ధి కోసం, పార్టీ బలోపేతం కోసం, పార్టీ కార్యకర్తలను కాపాడుకునే క్రమంలో తాను కొవ్వొత్తిలా కరిగిపోతున్నానని, అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ, ముందుకు సాగుతున్నానని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కావలి పట్టణంలోని బృందావనం కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు అన్న ఎన్టీఆర్ అభిమానులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులు అర్పించారు. పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పార్టీ కార్యకర్తల్లో శ్రమించి పనిచేసిన వారిని సన్మానించారు. ఆయా కార్యకలాపాల్లో ముందు ఉండి చేసిన వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, నీతి నిజాయితీకి, నిబద్ధతకు మారు పేరు అని, అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ లో మనమందరం పనిచేయటం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. సిద్ధాంతం నిబద్ధతతో కూడిన పార్టీగా భావిస్తూ క్రమశిక్షణగా ఎదగాలన్నారు. ఎన్ని ఆటుపోట్లు వచ్చినప్పటికీ జాతీయ స్థాయిలో పార్టీ బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు, లోకేష్ ఆధ్వర్యంలో మనమంతా పనిచేయడం అదృష్టం అన్నారు. 74 సంవత్సరాల చంద్రబాబు నాయుడు విశ్రాంతి లేకుండా శ్రమిస్తూ ఉంటే, మనమందరం ఎంతగా కష్టపడాలో ఆలోచించాలన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాక్షస పాలనను ఎదుర్కొని రాబోయే తరాల వారికి యువ నాయకుడు లోకేష్ మాదిరిగా మారబోతున్నారన్నారు. రాష్ట్ర రాజధాని విషయంలో ఎంతగానో కృషి చేస్తున్నారని, అలాగే పార్టీ కార్యకర్తలు, నాయకులు వారి వారి గ్రామాల్లో శ్రమపడి నిబద్ధతతో పనిచేసి మన బిడ్డల భవిష్యత్ తరాల కోసం పాటుపడాలన్నారు. కార్యకర్తలు అందరూ చిన్నచిన్న పొరపాట్లకు అపార్థం చేసుకోవద్దు అన్నారు. రాజకీయాలలో హత్యలు ఉండవు అని, ఆత్మహత్యలే ఉంటాయన్నారు. స్వయంకృపరాధమే మన జీవితానికి ఓటమిపాలు చేస్తుందన్నారు. పెద్దల సూచనలు పాటిస్తూ అడుగులు వేయాలన్నారు. ఎప్పుడు కూడా పార్టీ శాశ్వతం అన్నారు. అంతేకానీ నాయకులు వస్తారు, పోతారు అన్నారు. అరచేతితో సూర్యబింబాన్ని ఆపలేము అని తెలిపారు. పార్టీ కేడర్ లో విభేదాలు లేకపోవు అని, ప్రతి కుటుంబంలో, గ్రామంలో, పట్టణంలో విభేదాలు ఆనేవి ఉంటాయని, సరిచేసుకుంటూ వెళ్లడమే నాయకత్వ లక్షణం అన్నారు. నన్ను ఇబ్బందులు పెట్టినా నేను తలవంచుకొని పోతున్నానే తప్ప, ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టలేదు అన్నారు. నాపై అనేక రాళ్లు వేసిన, ఆ రాళ్ళను ఆనకట్టగా వేస్తూ కావలి అభివృద్ధిని ఏమాత్రం ఆగనీయకుండా ముందుకు తీసుకుపోతున్నానన్నారు. కావలి నియోజకవర్గం తనను ప్రజలకు పెద్దన్నగా ఉంచారని, ఆ బాధ్యతను నెరవేరుస్తానన్నారు. ఎమ్మెల్యే ప్రజలందరికీ ఒకే విధంగా పని చేస్తారని, ప్రజల మనిషిని అన్నారు. అన్ని పదవులు ఒకరికే రావు అని, అలాగే పనులు అన్నీ కూడా ఒకరికే రావు అని, సంపద అంతా ఒకరికే రావాలనుకోవడం సరైన విధానం కాదన్నారు. నేను ప్రసాదం లాంటి వాడనని, వెంకటేశ్వర స్వామి ప్రసాదమును అన్నారు. ఆ ప్రసాదాన్ని ఒక్కడినే తింటే అది స్వార్థం అవుతుందని, అందరికీ పంచి పెడితే అది ప్రసాదమవుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటాను, కనుక సంయమనం పాటించి సహకరిస్తూ తన సమయాన్ని కూడా వృధా చేయకుండా తనకు సహకరించాలి అన్నారు. ఇతరులకు అవకాశం దొరికే విధంగా ఉండాలన్నారు. ప్రజా ధర్బార్ సమయంలో ప్రజలకు అవకాశం ఇద్దాం అన్నారు.



కావలిలో కృష్ణారెడ్డి పాగా వేసి కూర్చోవడం లేదని, కావలికి రేపు ఎలాంటి రిజర్వేషన్ వస్తుందో తెలియదు, కనుక కావలి మన సొత్తు కాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## విక్కుర్తి ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం




అవనిగడ్డ మార్చి29 (వుదయం ప్రతినిధి): ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ ఒకటవ వార్డులోని విక్కుర్తి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆదివారం విక్కుర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఏర్పాటు చేశారు.

తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రతిమకు శ్రీనివాస్ తో పాటు పలువురు పార్టీ నాయకులు, ప్రముఖులు పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన భారీ పార్టీ శ్రేణుల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 44 కేజీల భారీ కేకును విక్కుర్తి శ్రీనివాస్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు తినిపించారు.ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ కు టిడిపి నేతలు పూల బొకేలు, మెమెంటోలు అందజేశారు.పులిగడ్డ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ దాసి హాజీ బాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం చేసిన విశ్రాంత ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు తన ప్రసంగంతో కార్యక్రమానికి హాజరైన వారిలో ఉత్తేజం నింపారు. తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడు,

నారా లోకేష్ సేవలను సుబ్రహ్మణ్యేశ్వర రావు కొనియాడారు.తెలుగుదేశం పార్టీ తరపున అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జి రేసులో విక్కుర్తి ముందంజలో నిలవడంతో, అవనిగడ్డ నియోజకవర్గంలోని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు కార్యక్రమానికి తరలివచ్చారు.విక్కుర్తి రాంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించగా, కోడూరు మాజీ ఎంపీపీ పెద్ది భాస్కరరావు, అవనిగడ్డ తెలుగు యువత మండల అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మణ, జయపురం మాజీ సర్పంచ్ వేమూరి ప్రభాకర రావు,

విశ్వనాథపల్లిలోని శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి దేవస్థాన చైర్మన్ తోట



సూర్య నరసింహారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు బడే వీరబాబు, పరిశే నాగమల్లేశ్వర రావు, పిసియస్ చైర్మన్ తోట సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గోగినేని సోమశేఖర్,

జయపురం గ్రామ టిడిపి అధ్యక్షులు కనక మేడల రామబ్రహ్మం, విశ్వనాథపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు కొప్పనాతి వెంకటేశ్వరరావు, వి కొత్తపాలెం గ్రామ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, గ్రామ ఉపాధ్యక్షులు కర్రా సుబ్బారావు, వేములపల్లి శ్రీహరి, రిటైర్డ్ వార్డెన్ అబ్దుల్ అజీజ్, మెకానిక్ బాలకృష్ణ, పిట్టల్లంక గ్రామ టిడిపి నాయకులు బడే పిచ్చయ్య, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, మేకా శ్రీనివాసరావు, పిరాటి రాంబాబు, పోతన ఆంజనేయులు, పులిగడ్డ చంద్ర, నాగం బాపయ్య, ఎస్ పున్నయ్య చౌదరి, లతో పాటు పెద్ద సంఖ్యలో అవనిగడ్డ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,

కార్యకర్తలు, అభిమానులు, వి.ఎస్.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

వలి, మార్చి 29, వుదయం ప్రతినిధి: పట్టణంలోని పాత ఊరు ఐదవ వార్డ్ లో టిడిపి జిల్లా అధ్యక్షుడు లేదా రవిచంద్ర అనుచరులు ఆధ్వర్యంలో 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా చేపట్టారు. గత 44 సంవత్సరములుగా పార్టీని విడకుండా ఏ పార్టీలోకి పోకుండా

కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీకి సేవ చేస్తూ అదరక బెదరక ఎన్ని కష్టాలు పెట్టినా

అన్నింటిని అధిగమించి బీదా రవిచంద్ర యాదవ్ అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నామని స్థానిక టిడిపి నాయకులు ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత బొంతా శ్రీనివాస్ యాదవ్, జనికర్ల మహేంద్ర యాదవ్, తదితరులు పేర్కొన్నారు. సందర్భంగా వారు టిడిపి జెండా ఆవిష్కరించి అనంతరం చెరువు వచ్చిన వారికి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా కార్యక్రమాన్ని చేపట్టారు.



## టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తిరుపతి జిల్లా చంద్రగిరి యర్రావారిపాలెం మార్చి 29(వుదయం ప్రతినిధి): మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు పార్టీ శ్రేణులు టిడిపి 44 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ను స్మరిస్తూ జై టిడిపి అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు స్వర్గీయ నందమూరి తారకరామారావు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు తోడు, నీడగా పేద వర్గాల ప్రజల కు రెండు రూపాయల కిలో బియ్యం, మహిళలకు ఆస్తి సమాన హక్కు వంటి ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చి నిరుపేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే రావాలి

- ★ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ★ పసుపు జెండా మోసిన వారికే ప్రాధాన్యం
- ★ అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనే సీఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ లక్ష్యం
- ★ టీడీపీకి కార్యకర్తలే వెన్నుముక..
- ★ కూటమి నాయకులను కలుపుకుపోవాలి
- ★ ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలి...
- ★ పెనుకొండ వాసులు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
- ★ విధ్వంసం, దోపిడే జగన్ క్రెడిట్
- ★ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సభలో మంత్రి సవిత

అమరావతి మార్చి29 (వుదయం ప్రతినిధి): పెనుకొండ శ్రీసత్యసాయి తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని, పసుపు జెండా మోసిన వారిని పార్టీ అధిష్టానం ఎప్పుడూ ప్రాధాన్యమిస్తూనే ఉంటుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వాలే రాష్ట్రంలో వచ్చేలా కార్యకర్తలందరూ పనిచేయాలని, కూటమిలోని ఇతర పార్టీలతో కలుపుకుపోవాలని పిలుపునిచ్చారు. దోపిడి, విధ్వంసం జగన్ క్రెడిట్ అని, వాటిని చోరీ చేయాల్సిన దౌర్భాగ్యం తమకు లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్స వేడుకలు పెనుకొండలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ సర్కిల్ అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావే



శంలో ఆమె మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రజా సంక్షేమానికి పార్టీ కార్యకర్తలు నిబద్ధత, నిజాయితీతో పని చేస్తున్నారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో అన్నఎన్టీఆర్ ఇదే రోజు టీడీపీని స్థాపించారన్నారు. నాడు ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ నిరంతరం కష్టపడుతున్నారన్నారు. వారి నేతృత్వంలో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. 5 ఏళ్ల జగన్ పాలనలో ఎన్ని కేసులు పెట్టిన, ఎంత వేధించినా టీడీపీ కార్యకర్తలు భుజాన ఉన్న పసుపు జెండాను దించని యోధులని మంత్రి సవిత కొనియాడారు.

**కష్టపడిన కార్యకర్తను పార్టీ విస్మరించదు...**



టీడీపీకి పార్టీ కార్యకర్తలే వెన్నుముక అని, పార్టీ అభ్యున్నతి కోసం కష్టించి పనిచేసిన వారిని అధిష్టానం ఎప్పుడూ విస్మరించబోదని మంత్రి సవిత స్పష్టంచేశారు. పార్టీ బలోపేతానికి కృషిచేసిన వారందరికీ పదవులు తప్పనిసరిగా వరిస్తాయన్నారు. పీక మీద కత్తి పెట్టి బెదిరించినా భయపడకుండా జై చంద్రబాబు, జై టీడీపీ అంటూ ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య మనకు స్ఫూర్తి అని అన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేపడుతోందన్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా, నాయకుడిపైనా ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వాలే రావాలి...**

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల రాష్ట్రం అస్తవ్యస్తమైందని మంత్రి సవిత మండిపడ్డారు. చివరికి ఏపీకి రాజధాని కూడా లేకుండా పోయిందన్నారు. మరోసారి సీఎం చంద్రబాబు అధికారంలోకి రావడంతో, రాజధాని అమరావతి పనులు ఊపందుకున్నాయన్నారు. రాజధానిని భవిష్యత్తులో మరెవరూ కదపకుండా ఉండేలా అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపామన్నారు. కూటమి నాయకులను టీడీపీ శ్రేణులు కలుపుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వాలే అధికారంలోకి మళ్లీ మళ్లీ రావాలన్నారు. కష్టకాలంలో సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అండగా నిలిచారన్నారు. ఏపీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా ప్రధాని నరేంద్రమోడి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**దోపిడి, విధ్వంసమే జగన్ క్రెడిట్**

క్రెడిట్ చోరీ చేస్తున్నారంటూ సీఎం చంద్రబాబును, కూటమి ప్రభుత్వానుద్దేశించి జగన్ తరుచుగా విమర్శించడంపై మంత్రి సవిత తీవ్రంగా మండిపడ్డారు. విధ్వంసం చేయడం, దోచుకోవడం జగన్ క్రెడిట్ అని విమర్శించారు. అటువంటి జగన్ క్రెడిట్ ను తాము చోరీ చేయాల్సిన దుస్థితి పట్టలేదన్నారు. తమదంతా అభివృద్ధిపథమన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఎంతో కీలకమైన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై ప్రత్యేక అసెంబ్లీ జరిగినా జగన్ పట్టించుకోలేదన్నారు. ఆయనకు రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల చిత్తశుద్ధి ఈ ఘటనే చిన్న ఉదాహరణ అని మంత్రి సవిత అన్నారు.

**మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తా...**

పెనుకొండలో జరిగిన అభివృద్ధి అంతా టీడీపీ ప్రభుత్వాలు, ఎమ్మెల్యేలు ఉన్న సమయంలోనే జరిగినవని మంత్రి సవిత తెలిపారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో పెనుకొండలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ వలస పక్షులు దోచుకోవడమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. కేవలం 22 నెలల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పీఆర్ డిపార్ట్మెంట్ ద్వారా రూ.72 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా పరిశుద్ధమైన తాగునీటి సరఫరా కోసం గ్రామీణ నీటిపారుదల విభాగం ద్వారా రూ.32 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పనులు జరుగుతున్నాయని తెలిపారు. హెచ్ఎన్ఎస్ పథకం ద్వారా రూ.3 కోట్లు, విద్యా శాఖ ద్వారా రూ.8.40 కోట్లు వెచ్చించామన్నారు. రూ.18 కోట్లతో రొద్దంలో ఎంజేపీ గురుకుల పాఠశాలను నిర్మిస్తున్నామన్నారు. పరిగిలో బీసీ హాస్టల్, సోమందేపల్లిలో బాలిక హాస్టల్ ను నిర్మించామన్నారు. సోమందేపల్లి కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ఇవే కాకుండా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పెనుకొండ పట్టణంలో రూ.120 కోట్లతో త్వరలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. ఏ నమ్మకంతో తనను గెలిపించారో అదే నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మంత్రి సవిత స్పష్టం చేశారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 150 మంది సీనియర్ నాయకులను,

కార్యకర్తలను మంత్రి సవిత సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలొచ్చారు...

## ఘనంగా ఆదూరుపల్లి లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు రూరల్ (వుదయం ప్రతినిధి) మార్చి 29వ తేదీ చేజర్ల మండలం ఆదురుపల్లిలో గ్రామంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళుగా నమ్మి తెలుగుదేశం పార్టీని దివంగత నేత నందమూరి తారక రామారావు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగు వాడి గౌరవం.. ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని తెలిపారు. అలాగే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ పేదల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. చేజర్ల మండలం ముస్లిం మైనార్టీ నాయకుడు పఠాన్ షాన్వాస్, ఆదూరుపల్లి గ్రామంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పీర్ల వెంకటయ్య, గల్లా పుల్లయ్య, చవళం జనార్దన్, చెన్నం చెట్టి అంకయ్య, నాశనం పెంచలయ్య, ఐదవ వార్డ్ మెంబర్ మునగాల మల్లికార్జున. యనమల రవి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించిన ఘనత

# తెలుగుదేశం పార్టీదే

**ఎన్టీఆర్ సర్కిల్ లో తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో గద్దె అనురాధ, ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



విజయవాడ ,మార్చి 29( వుదయం ప్రతినిధి) :

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ, సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీదేనని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాల గద్దె అనురాధ, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఆదివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం అంటే తెలుగు వారి పండుగ అన్నారు. తెలుగు ప్రజల సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం ఆనాడు ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆనాడు ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో ఇబ్బందులు పడుతూ పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పేదలకు ఇళ్ళు, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలను అనాడు ఎన్టీఆర్ ఇచ్చారన్నారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను సూపర్‌హిట్‌గా అమలు చేస్తున్నారన్నారు. నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలను నారా లోకేష్ మరింత వేగంగా, సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. అందరి సంక్షేమం కోసం స్థాపించిన పార్టీని నాయకులు, కార్యకర్తలు 44 సంవత్సరాలుగా ముందుకు తీసుకువెళుతున్నారని చెప్పారు.

తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చారంటే ఆయన సంకల్ప బలం చాలా గొప్పదని చెప్పారు. నేడు వృద్ధులు, వికలాంగులు, వింతతువులు ఫించన్లు తీసుకుంటున్నారంటే అది ఎన్టీఆర్ వల్లనేనని అన్నారు. మన రాష్ట్రంలో ఆనాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ఫించన్ల పథకాన్ని కేంద్రం అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారన్నారు. పేదలకు పక్కా గృహాల పథకాలను అందచేసిన ఘనత కూడా ఎన్టీఆర్‌దేనని చెప్పారు. రాష్ట్రంలోని పేదలకు రేపు సోమవారం టిడ్కో ఇళ్ళను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందచేస్తున్నారన్నారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ అమలు చేస్తున్నారు. ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందచేస్తున్న తెలుగుదేశం పార్టీని కాపాడుకుంటూ ముందుకు తీసుకువెళతామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, బొర్రా గాంధీ, సి.హెచ్. గాంధీ, టి.ప్రేమనాథ్, జె.సాంబశివరావు, ఎ.ప్రసాద్, సి.హెచ్. ఉషారాణి, పేరేపి ఈశ్వర్, గురు ప్రసాద్, రాధారపు యల్లబాబు, కర్ణ రమేష్, అన్నాబత్తుల శ్రీదేవి, మాదల రాజ్యలక్ష్మి, లక్ష్మి, నాగమణి, పామర్తి కిషోర్,

సి.హెచ్.రమణ, యర్నేని వేదవ్యాస్, రత్నశ్రీ, చిట్టా నిర్మల ఇంకా అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కు ఘనంగా

నివాళులు అర్పించారు.

### ఏళ్లు గడిచినా అందని సాయం.

# వరద బాధితుల కన్నీటి గాథ!




వి ఆర్ పురం మార్చి 29( వుదయం ప్రతినిధి) :

పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలంలో ఫట్టా సంవత్సరం వచ్చిన వరదలకు పలు గ్రామాల ప్రజలు సర్వం కోల్పోయిన సంగతి ప్రభుత్వం కు, అధికారులకు తెలిసినదె కానీ ఇంతవరకు ఎవరికి నష్టపరిహారం ఇవ్వలేదు అంటూ వరద బాధితుల వాపోతున్నారు.మళ్ళీ వరదల కాలం రాబోతుంది అని ప్రభుత్వం ముందుగానే చర్చ సమావేశాలు సిద్ధం చేస్తున్నారు.చింతూరు ఐ టిడిఏ లో

ఆదివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో,తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో, వివిధ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లతో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఈ సంవత్సరం వరదలు ఎదుర్కొనే విధంగా ముందస్తు చర్యలు సంబంధించిన సమావేశం పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరదలు ఏప్పుడు వచ్చిన ఎదుర్కొనే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను సిబ్బందిని సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వరదలు ఎప్పుడు వచ్చినా మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం ముందుగానే సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వరదలకు ముందు లాంచీలు, కంట్రీ బోట్లు, ఆయిల్ తదితరవి సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.గతంలో వరదలలో పని చేసిన అధికారులను ఏవిధంగా వరదలు ఏర్పాట్లు చేసింది కొన్ని శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.

భద్రాచలంలో ఏ వార్నింగులు వచ్చిన వెంటనే వరద ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించింది, అదేవిధంగా వరదలకు సంబంధించిన పునరావాస కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేసింది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా వచ్చే సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులందరికీ ప్రభుత్వ నిబంధన ప్రకారం వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల సహాయ సహకారాలతో సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలో ప్రజలందరికీ మంచి పరిపాలన అందించే విధంగా మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఓ జనరల్ రామ తులసి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆంజనేయులు, వై వెంకటేశ్వర్లు, బాలకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, పి హెచ్ ఓ ముత్తయ్య, సిడిపివో జయలక్ష్మి, ఏవో కే సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మురళి, రత్నరాజు,డి ఈ లు సూర్య ప్రకాష్, ఆశ్రిత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ.44 ఆవిర్భావ దినోత్సవం.

*★ తెలుగుదేశం పార్టీ అంటేనే పథకాల అభివృద్ధి ముందడుగు. .*



వి ఆర్ పురం మార్చి 29 వుదయం న్యూస్.

పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వర రామచంద్రపురం మండలం ఎన్టీఆర్ కూడలి వద్ద జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవిగార్ల ఆదేశాలను సారం ఘనంగా తెలుగుదేశం పార్టీ.44 ఆవిర్భావ దినోత్సవం. ముందుగా ముత్యాల రామారావు మాజీ జెడ్పిటిసి గారి కుమారుడు ముత్యాల వెంకట సాయి సిద్ధార్థ 21/03/26 నాడు అకాల మరణాన్ని చింతిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించడం జరిగింది. 43 వసంతాలు పూర్తిచేసుకుని 44 వసంతానికి అడుగులు వేస్తూ విఆర్ పురం మండలం అధ్యక్షులు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానించడం జరిగింది. మరియు 11 పంచాయతీల్లో గ్రామ గ్రామాన ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు జండా ఎగరవేయడం సీనియర్ నాయకులను సత్కరించటం వంటి కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులుబొర్రా.నరేష్ మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే తెలుగుదేశం పార్టీ తెలుగు దేశం పార్టీ అంటేనే సంక్షేమం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు మాజీ మండల అధ్యక్షులుబొర్రా నరసింహారావు ఆచంట శ్రీనివాసరావు జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి. ఎంపీటీసీ వాళ్ల వెంకటేశ్వర రెడ్డి సీనియర్ నాయకులు.ముత్యాల రమేష్ మామిడి రాజు.రేవు శివ సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ వాళ్ళ కోటేశ్వర్ రెడ్డి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరకాయ సూర్య ప్రకాష్.మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు పులి సాహెబ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ మండల రైతు విభాగ అధ్యక్షులు నాలారపు సత్యనారాయణ సీనియర్ నాయకులు దుర్గారావు కృపారావు బింగి విష్ణు బేరి వెంకన్న శిఖండి. రాజుపేట బూత్ కన్వీనర్ ముత్యాల. భాను తిరుపతిరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

# మంత్రి ఆనం రామనారాయణరెడ్డి




ఆత్మకూరు మార్చి 29( వుదయం ప్రతినిధి) :

ఆత్మకూర్ నియోజకవర్గం ఆత్మకూరు హెడ్ క్వార్టర్ లొఆదివారం 29వ తేదీ టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర మంత్రి ఆనం రామణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . మొదటగా టిడిపి పార్టీ డిమ్మెను ప్రారంభించి టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారెడ్డి మాట్లాడుతూ తెలుగోడి సత్తాను ప్రపంచానికి సాటిన ఏకైక నాయకుడు మొనగాడు నందమూరి తారకరామారావు అని అలాగే. ఎన్టీ రామారావు పేదల పాలిట ఆశాజ్యోతి గా పేదలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చిన నాయకుడని పార్టీ ఆవిర్భావం తర్వాత ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకొచ్చి అప్పటి కాంగ్రెస్ ను ఎదుర్కొని తెలుగోడు సత్తా చాటాడని అలాంటి నాయకుడు స్థాపించిన పార్టీ టిడిపి పార్టీని ఆ పార్టీ ఆధ్వర్యంలో పరిపాలన విధానాన్ని సాగించడం ఎంతో గర్వంగా ఉందని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ పేదలని ఆదుకుంటుందని. ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని హాస్పిటల్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు, ఆత్మకూర్ టిడిపి నాయకులు చంద్రారెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, సోమశిల కాలువ డైరెక్టర్ కేశవ నాయుడు, టిడిపి పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, టిడిపి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు, టిడిపి పార్టీ ఆరు మండలాల అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ కాశినాయన ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవానికి పదివేలు విరాళం అందించిన కంచి పరమేశ్వర రె



ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) మార్చి 29వ తేదీ ఆత్మకూరు పట్టణంలోని తిరుణాల తిప్ప శ్రీ కాశినాయన కళ్యాణ మండపంలో శ్రీ కాశినాయన ఆశ్రమ పాఠశాల 15వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి గారు తన ఉదారతను చాటుకున్నారు.

భారీ ఆర్థిక సాయం గత ఏడాది లాగే, ఈ ఏడాది కూడా పాఠశాల మౌలిక సదుపాయాల కోసం రూ. 1,00,000/- (అక్షరాలా లక్ష రూపాయలు) విరాళంగా అందజేస్తామని ఆయన ప్రకటించారు. ఈ మొత్తాన్ని జూన్ మాసంలో అందజేయనున్నట్లు తెలిపారు.

మలిశెట్టి శ్రీనివాసరావు (టీచర్) పరమేశ్వర రెడ్డి సేవా గుణాన్ని కొనియాడుతూ స్వయంగా రాసిన పాట సభికులను విశేషంగా అలరించింది.శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూవిద్యాలయం ఒక దేవాలయం: "దేవాలయం లాంటి ఈ పవిత్ర ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోంది. విద్యార్థులు ఇక్కడ కేవలం చదువు మాత్రమే కాదు, సంస్కారాన్ని కూడా నేర్చుకుంటున్నారు.క్రమశిక్షణే పునాది ఒక విద్యార్థి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే కేవలం పుస్తక జ్ఞానం సరిపోదు, దానికి క్రమశిక్షణ తోడవాలి. క్రమశిక్షణ కలిగిన విద్యార్థి సమాజంలో ఎక్కడికి వెళ్లినా గౌరవం పొందుతాడు. విద్యార్థులు తమ కాలాన్ని వృధా చేయకుండా ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలి."

తల్లిదండ్రుల బాధ్యత పిల్లల ఎదుగుదలలో కేవలం పాఠశాలదే బాధ్యత అనుకోవడం పొరపాటు. ఇంట్లో తల్లిదండ్రులు వారిపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలి. స్కూల్లో ఇచ్చిన హోంవర్క్ చేస్తున్నారా లేదా, వారు ఎవరితో స్నేహం చేస్తున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉందనే విషయాలను ప్రతిరోజూ గమనించాలి. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేసినప్పుడే పిల్లల భవిష్యత్తు బంగారుమయమవుతుంది కులమతాలకు అతీతంగా పేద విద్యార్థులకు ఉచిత విద్య, భోజనం, నోటు పుస్తకాలు అందిస్తూ అక్కున చేర్చుకుంటున్న శ్రీ కాశినాయన ఆశ్రమ పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి. ఇలాంటి సేవా దృక్పథం ఉన్న సంస్థలకు అండగా నిలవడం మనందరి బాధ్యత.

శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి సేవా నిరతిని కొనియాడుతూ ఉపాధ్యాయులు మలిశెట్టి శ్రీనివాసరావు గారు రాసిన పాట సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పరమేశ్వర రెడ్డి చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. చిన్నారులు ఆయన పాదాలకు నమస్కరించి దీవెనలు పొందగా, పాఠశాల యాజమాన్యం ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులను ఆదుకుంటున్న ఈ సంస్థకు భవిష్యత్తులో కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి గ పునరుద్ఘాటించారు.

# తెలుగుదేశం పార్టీ 44వ వసంతాలు పూర్తి

**సందర్భంగా అభిలాష్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం_**



విజయవాడ మార్చి 29 వుదయం ప్రతినిధి:-డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభిలాష్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భం ఏదైనా గాని నలుగురు ఆకలి తీరుతుంది అనే ఆలోచనతో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు ముందు అడుగులో ఉంటుంది.టిడిపి ప్రభుత్వము పేదవారు ఆకలి తీర్చడానికి రెండు రూపాయలకే బియ్యాన్ని ఇచ్చి ఎంతో మందికి ఈ రెండు రూపాయల బియ్యం ఆర్థికంగా ఎంతో ఉపయోగపడి ఆకలిని తీర్చింది. డొక్కా సీతమ్మ ట్రస్ట్ కూడా పనిచేసుకుని జీవనాన్ని సాగించే వారికి ఎప్పుడు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి మా వంతుగా సేవ చేసుకునే భాగ్యం కలిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి సెంట్రల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు గెస్ట్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిలాష్, గుబ్బల జ్యోతిశ్వరి, పల్ల ఉమామహేశ్వరి, వినీత అనిల్, తెలుగుదేశం పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మల్లంపాటి రవికుమార్, మల్లంపాటి శ్రీనివాస్ ఇంకా పార్టీ నాయకులు రావటం జరిగింది ఈ కార్యక్రమానికి వచ్చి సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విజయకుమారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు..

# స్థిరమైన రాజధానితోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

*-నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్*



అవనిగడ్డ మార్చి29 (వుదయం ప్రతినిధి):

స్థిరమైన రాజధానితోనే రాష్ట్ర సుస్థిర అభివృద్ధి సాధ్యం అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మత్సకార వికాస సమితి కార్యదర్శి లంకె యుగంధర్ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ఎంపిక చేస్తూ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయటం శుభ పరిణామం అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసిన ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటికీ, రాజధాని విషయంలో అనేక సార్లు అనిశ్చిత పరిస్థితిని చవిచూడాల్సి వచ్చిందన్నారు. నవ్యాంధ్ర ఆవిర్భావ సమయంలో అమరావతిని రాజధానిగా ప్రకటించి, అభివృద్ధి చేపట్టినప్పటికీ తదుపరి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మళ్ళీ అనిశ్చితి నెలకొల్పి రాష్ట్ర ప్రగతిని తుంగలో తొక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం తాజాగా చేసిన తీర్మానంతో రాష్ట్రంలో సుస్థిర ప్రగతి మార్గాలు ఏర్పడి, పెట్టుబడుల రాకకు బాటలు పడతాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రపంచ శక్తిగా రాజధాని అమరావతిని తీర్చిదిద్దుతోందన్నారు. వరల్డ్ బ్యాంక్, ఏడీబీ నుంచి రూ.15వేల కోట్లు, హడ్కో నుంచి రూ.11వేల కోట్లు, నాబార్డ్ నుంచి రూ.7,387 కోట్లు సమీకరించి ప్రభుత్వం రాజధాని నిర్మాణం చేస్తోందన్నారు. తద్వారా ఇప్పటికే ఒకేసారి 15 జాతీయ బ్యాంకులు తమ కార్యాలయాల ఏర్పాటు చేపట్టాయన్నారు. మరో రూ.28వేల కోట్లు పెట్టుబడులు కూడా వచ్చాయన్నారు. ఈ క్రమంలో అమరావతిని శాశ్వత రాజధానిగా ఖరారు చేయటంలో రాష్ట్ర అసెంబ్లీ తీర్మానానికి కేంద్రంలోని ఎన్.డీ.ఏ ప్రభుత్వం కూడా సంపూర్ణ మద్దతు ఇవ్వనున్న నేపథ్యంలో రాష్ట్రానికి, ముఖ్యంగా అమరావతి అభివృద్ధికి పెట్టుబడులు మరింతగా వస్తాయన్నారు. ఈ సందర్భంగా అమరావతి రాష్ట్ర శాశ్వత రాజధానిగా అసెంబ్లీ తీర్మానం పట్ల నియోజకవర్గ జనసేన పార్టీ తరపున హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ అధినాయకులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. మట్టల ఆదివారం సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, జనసేన పార్టీ నాయకులు చన్నగిరి సత్యనారాయణ, రెడ్రౌతు కృష్ణబాబు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కొరకేనన్న పెనమలూరునియోజకవర్గ ఎమ్మెల్యే బోడే ప్రసాద్

కృష్ణాజిల్లా మార్చి 29 వుదయం ప్రతినిధి:- సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపన ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కొరకేనన్న పెనమలూరునియోజకవర్గం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ...పోరంకి ప్రధాన సెంటర్ నందు తెదేపా శ్రేణుల సమక్షంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి

ఘజమాల వేసి నివాళులర్పించారు.

44 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాపోరంకి నియోజకవర్గ కార్యాలయంలో 29 మార్చి 1982 నుండి పార్టీలో ఉంటూ,పార్టీ పటిష్టతకు కష్టపడిన సీనియర్ నేతలను సన్మానించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ , కార్యకర్తల త్యాగాల ఫలితమే స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాల సాధనకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కృషి చేయగలుగుతున్నామన్నారు.2019-24 రాష్ట్రంలో పరిపాలకుల బాధ్యతారాహిత్యం వలన రాష్ట్ర ఆర్థికపరిస్థితి పూర్తిగా దెబ్బతినడంతో పాటు, ప్రజలకు జీవనోపాధి లేక కుటుంబాల పోషణ కష్టమైన పరిస్థితి నుండి 2024 కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తూ, ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి అందిస్తూ, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం, గూగుల్ డేటా సెంటర్ వంటి సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో లక్షలాది ఉద్యోగాల కల్పన, భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో విద్యా ఐటీ శాఖల్లో యువత భవిష్యత్తు కోసం పునాదుల నిర్మాణం చేసుకుంటూ విజన్ 2047 దిశగా పనిచేస్తున్నామని తెలిపిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ,పెనమలూరు నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి నన్ను రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసే అవకాశం నాలాంటి సామాన్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు కల్పించారు అంటే ఇంతకన్నా ఇంకేం కావాలి.నియోజకవర్గ పరిశీలకులు జువ్వాడి రాంబాబు మాట్లాడుతూ..

.పార్టీ ఆదేశానుసారం ప్రతి కార్యక్రమాన్ని తూచా తప్పకుండా రాష్ట్ర పార్టీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న పెనమలూరు నియోజకవర్గం ప్రప్రధమంగా అనుసరించేదని, కృష్ణాజిల్లాలోనే ఏ నియోజకవర్గంలో జరగని విధంగా ఒక పెనమలూరు నియోజకవర్గం లో చాలా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.. ఎల్లవేళలా కార్యాలయంలో ప్రజలు అందుబాటులో ఉండే ఏకైక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువత,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ఆదూరుపల్లి లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

.ఆత్మకూరు రూరల్ (వుదయం ప్రతినిధి) మార్చి 29వ తేదీ చేజర్ల మండలం ఆదురుపల్లిలో గ్రామంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. <

మొదటగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళుగా నమ్మి తెలుగుదేశం పార్టీని దివంగత నేత నందమూరి తారక రామారావు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగు వాడి గౌరవం

.. ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని తెలిపారు. అలాగే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ పేదల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. చేజర్ల మండలం ముస్లిం మైనార్టీ నాయకుడు పఠాన్ షాన్వాస్, ఆదూరుపల్లి గ్రామంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పీర్ల వెంకటయ్య, గల్లా పుల్లయ్య, చవళం జనార్దన్, చెన్నం చెట్టి అంకయ్య, నాశనం పెంచలయ్య, ఐదవ వార్డ్ మెంబర్ మునగాల మల్లికార్జున. యనమల రవి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తూర్పు కంభంపాడు లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

ఆత్మకూరు రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి) మార్చి 29 తేద చేజర్ల మండలం తూర్పు కంభంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు,

మాజీ సర్పంచ్ కొమ్మి రమేష్ నాయుడుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళుగా నమ్మి తెలుగుదేశం పార్టీని దివంగత నేత నందమూరి తారక రామారావు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగు వాడి గౌరవం. ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని తెలిపారు. అలాగే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ పేదల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. చేజర్ల మండలంలో అన్ని గ్రామాలను అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెలకొండ శ్రీనివాసులు, నాయుడు సప్పిడి వెంకటేశ్వర్లు, ఎం పెంచల నరసయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ఉష
వుదయం సాహిత్యం

# "నిజం చెపుతున్న వేపకాయంత కథలు"

రచన అంటే ఏమిటి? అనే ప్రశ్న కు జవాబు చాలా మామూలు మాటల్లో చెప్పాల్సివస్తే అది రచయిత తాలూకు(Decisive written response) లిఖిత నిర్ణాయక స్పందన. ఈ నిర్ణాయక స్పందన అది వైయక్తిక అస్తిత్వానికి ఏర్పడే విపత్తుకు సంబంధించి నది కావచ్చు లేదంటే సామాజిక అస్తిత్వానికి వాటిల్లే విపత్తుకు సంబంధించినది కావచ్చు.రచయితలు తమ ఇచ్ఛ మేరకు లేదా అవకాశం మేరకు ఆయా ప్రక్రియలను ఎంచుకుంటారు.అట్లా ఎంపిక చేసుకునే ప్రక్రియల్లో కథ ను 'సమకాలీన చరిత్రను రికార్డు చేసే పనిముట్టు'గా ప్రసిద్ధ కథకులు డా.వి.చంద్రశేఖర్ రావు ప్రశంసించారు.ఈ సంబోధనకు పరిమితమై గొల్లకురుమల జీవితాల పై వచ్చిన సాహిత్యంలో

'వేపకాయంత నిజం' కథా సంకలనాన్ని విశ్లేషించాలనుకుంటున్నాను.విశ్లేషించే ముందు డా.వి.చంద్రశేఖర్ రావు గారే చెప్పిన ఇంకోమాట"I am product of my times and politics of my times"అనే వ్యాఖ్యను కూడా పాఠకులకు గుర్తు చేస్తున్నాను. వర్తమానంలో తమ చరిత్రను తాము లిఖించుకోవడంలో అంతర్భాగంగా , గొల్ల కురుమ సమాజం తమ రాజకీయ సాంస్కృతిక చైతన్యాన్ని సుస్థిరపరచుకోడానికి అవసరమైన సాహిత్య స్వరంగా ఈ కథా సంకలనం వెలుగు చూసిందని నేను భావిస్తున్నాను.అంతే కాదు భారతీయ సామాజిక కింది వర్గాల చరిత్ర కారుడు రణజిత్ గుహ ఆశించిన విధంగా -ఇప్పటిదాకా నిరాకరణకు , విస్మరణకు గురైన Under Class Stories నిజమైన నిరూపణ యోగ్యమైన చరిత్ర రచనకు మొత్తం సమాజంలోని బి.సి కుల్లాల్లో అతి పెద్ద భారతీయ ఉపజాతిగా ఉన్న యాదవుల విలక్షణమైన శీలవంతమైన సామాజిక నడవడిక ప్రాయోజకం కాగలదని విశ్వసిస్తున్నాను.

ఈ సంకలనానికి రూపతః వస్తుతః ఒక ప్రత్యేకత ఉంది.తెలుగు సాహిత్యంలోనే అత్యధిక కథలు రాసిన డా.కాలువ మల్లయ్య, బహుజన చైతన్యాన్ని రాజకీయశక్తిగా మార్చే పనిలో నిమగ్నమై నిబద్ధుడైన ప్రొఫెసర్.ప్రభంజన్ యాదవ్,కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాదు పరిశోధక విద్యార్థిని భారతి సంపాదకులుగా ఈ కథా సంకలనం రావడం అభినందనీయం. తొంభైల అనంతరం అస్తిత్వవాద సాహిత్యం కులం,ప్రాంతం నుంచి విస్తృతంగా వస్తున్న దరిమిలా ఆయా కులాలు,ప్రాంతాలు తాము ప్రధాన స్రవంతి సాహిత్యంతోపాటు తమ మీద వచ్చిన,తమ నుండి వచ్చిన రచనల అధ్యయనం పై దృష్టిని కేంద్రీకరించాయి.వ్యవస్థీకృత నియమాలకు, సాంఘిక దృగ్విషయాలకు తమ తమ జీవితాలు ఎట్లా 'సాంఘిక రుజువు (Social proof)'లు గా మిగిలాయో లేదా నిలబడ్డాయో నిరూపించడానికి ఈ ప్రత్యేక రచనల సృష్టి,సేకరణ,అధ్యయనం కులాలకూ ప్రాంతాలకూ అత్యంత అవసరమైనాయి.ఈ అవసరం రీత్యా ఇందులోని కథలు పైన పేర్కొన్న వస్తుతః,రూపతః ప్రత్యేకతను సంతరించుకున్నాయి.అగ్ర కులాలకు విధేయులు (Authority bias)గా ఉండటాన తమకు తాముగా ఎంత అన్యాయమై పోయింది తెలుసుకునే స్వీయవాస్తవికత (Self actualization)కు దోహదం చేసే కథలతో పాటు ఉత్పత్తి సంబంధాలు,గ్రామీణ జీవన మార్మికత ను,కడగండ్లను, పొరపొచ్చాలను విడమర్చి చెప్పడంతో పాటు ,ఒక సామాజిక వర్గం పరివర్తన చెందే క్రమంలో ఎదుర్కొనే సంఘర్షణకు సంబంధించిన సూక్ష్మ చరిత్రలు(Micro histories)అనదగిన పది కథలు ఈ సంకలనంలో ఉన్నాయి.ఇవి తెలుగు కథల్లో

> *గొల్ల కురుమలు భూ శ్రామికులు. బీసీల్లో మెజారిటీ వర్గం. పశు పోషణ ద్వారా జీవ వైవిధ్య వ్యవసాయాన్ని అనుసరించి బ్రతికే సాధుజీవులు, అక్షరాస్యత తక్కువ. చరిత్ర వీరిని యాదవ రాజులు గా కీర్తించినా వర్తమానంలో(Nomadic tribe) అర్ధ సంచార జీవులు గా పొట్టపోసు కుంటున్న వైనం వెనకాల కారణాలను ఈ కథలు తాత్వికంగా వెతికి పట్టిస్తాయి. అక్కడక్కడ సంపన్న కుంటుంబాలున్నట్టు కనిపించినా మొత్తం గా చూసినప్పుడు గొల్లకురుమలంతా పేద మధ్యతరగతే. ఇవాళ్టి నాగరికతా సూచికలతో కొలిస్తే అన్నింటా వెనుకబాటుతనమే. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పెద్ద వర్క్ ఫోర్స్ గా ఉన్నప్పటికినీ సామాజిక పంపిణీలో గొల్లకురుమలకు దక్కుతున్న వాటా అతిస్వల్పమే.ఆర్షస్వామ్యం ప్రవచించిన ఆచారవ్యవహారాలు పాటించడం వల్ల అబ్బిన దైవభక్తి,దాని నుండి సంక్రమించిన స్థానీయ సంస్కృతి ఆచార వ్యవహారాల పట్ల వీరవిధేయతతో పాటు ఆరాధనోత్సవాలు ,ఆశ్రితకులాల సంరక్షణ వెరసి గొల్ల కురుమల సాంప్రదాయిక జీవన విధానం విడిగా ఒక జాతీయత(Ethnicity)గా రూపుదిద్దుకుని చారిత్రక ప్రాశస్త్యాన్ని సాధించుకున్నది.*

ప్రధానంగా చోటు చేసుకున్న కథన నిర్మాణానికి(Narrative structure) గల వైవిధ్యంతో పాఠకులను ఆకట్టుకుంటాయి.

గొల్ల కురుమలు భూ శ్రామికులు. బీసీల్లో మెజారిటీ వర్గం.పశు పోషణ ద్వారా జీవ వైవిధ్య వ్యవసాయాన్ని అనుసరించి బ్రతికే సాధుజీవులు, అక్షరాస్యత తక్కువ.

చరిత్ర వీరిని యాదవ రాజులు గా కీర్తించినా వర్తమానంలో(Nomadic tribe) అర్ధ సంచార జీవులు గా పొట్టపోసుకుంటున్న వైనం వెనకాల కారణాలను ఈ కథలు తాత్వికంగా వెతికి పట్టిస్తాయి. అక్కడక్కడ సంపన్న కుంటుంబాలున్నట్టు కనిపించినా మొత్తం గా చూసినప్పుడు గొల్ల కురుమలంతా పేద మధ్యతరగతే.

ఇవాళ్టి నాగరికతా సూచికలతో కొలిస్తే అన్నింటా వెనుకబాటుతనమే. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పెద్ద వర్క్ ఫోర్స్ గా ఉన్నప్పటికినీ సామాజిక పంపిణీలో గొల్లకురుమలకు దక్కుతున్న వాటా అతిస్వల్పమే.ఆర్షస్వామ్యం ప్రవచించిన ఆచారవ్యవహారాలు పాటించడం వల్ల అబ్బిన దైవభక్తి,దాని నుండి సంక్రమించిన స్థానీయ సంస్కృతి ఆచార వ్యవహారాల పట్ల వీరవిధేయతతో పాటు ఆరాధనోత్సవాలు ,ఆశ్రితకులాల సంరక్షణ వెరసి గొల్ల కురుమల సాంప్రదాయిక జీవన విధానం విడిగా ఒక జాతీయత(Ethnicity)గా రూపుదిద్దుకుని చారిత్రక ప్రాశస్త్యాన్ని సాధించుకున్నది.

ఈ జాతీయతే కులీనతగానూ , సాంఘిక అడ్డంకిగానూ గొల్లకురుమల జీవితాలను నిరంకుశంగా శాసిస్తూ వస్తున్నది. దీన్ని ఈ కథలు వీటిల్లో నడిచే పాత్రల ద్వారా సంఘటనల ద్వారా ఎరుక పరుస్తాయి.సామాజిక శ్రేణీకరణలో గొల్ల కురుమలు ప్రకృతితో అతిసహజ, అతి సన్నిహిత సంబంధాలున్న పెద్ద సామాజిక వర్గం. పారిశ్రామిక యుగ లక్షణాలు ఒంటపట్టని ప్రకృతి జీవులు. విద్యార్జన, ఉద్యోగ సముపార్జన తద్వారా నగర సమాజంలో చేరడం అనే సామాజిక పరివర్తనలో భాగస్వామ్యం లేకపోయినందున, రాసుకోవడం రాయించుకోవడం పట్ల లేశమాత్రం స్పృహ అయినా లేకపోవడం వల్ల వీరిపై గత శతాబ్ద కాలంగా వచ్చిన సాహిత్యం స్వల్పం అనే చెప్పాలి.అందులో కథలు ఏ కొన్నో .ఆ కొన్నిటినైనా ఇప్పుడు ఈ రూపంలో సమాజం ముందు ఉంచడం సాహిత్యంలో యాదవుల స్థానానికి గల వెలితిని పూడ్చడంగా చెప్పుకోవచ్చు.ఒక రకంగా యాదవుల సాంఘిక చరిత్రకు ఈ ' వేపకాయంత నిజం ' కథలను సంగ్రహరూపా(Epitomes)లుగా నిర్వచించుకోవచ్చు.

ఇతివృత్తం వారీగా చూస్తే ఈ పది కథల్లో సంకలనం నామౌచిత్యపు కథగా'వేపకాయంత నిజం'లో-రాజ్యాంగ పరిధిలో ఆలోచించడం కూడా తప్పే అంటూ యాదవుల రాజకీయ స్పృహపై దాడి చేసే అగ్ర కుల అరాచకాన్ని కళ్లకు కట్టే కథను జి.వెంకట కృష్ణ రాశాడు.Political power is ultimate power అని చెప్పే కథ 'పెత్తనం'.దాన్ని అందిపుచ్చుకున్న నాడే గొల్ల కురుమల బతుకులు ఓ దారికొస్తయి అనే రాజకీయ స్వావలంబనా దృక్పథంతో ప్రభంజనం యాదవ్ ఈ పెత్తనం కథ రాశారు.రచయితగా ఏదో ఒకటి రాయడం కాదు . అస్తిత్వ వాదం యుగంలో మనం మన గురించి రాసుకోవాలి ఉద్బోధించే కథ 'శనార్థి'.దీని రచయిత డా.కాలువ మల్లయ్య.ఈయనకు సహస్ర కథా వృక్షం అని బిరుదు. ఎన్ని మార్పులు వచ్చినా భూస్వాముల అహంకారంలో మార్పు రానందు వల్ల కుమిలిపోతున్న యాదవ మహిళాధికారి కథ 'బండారి'.ఈ కథకుడు వాగుమూడి లక్ష్మీ రాఘవరావు.

ఐదో కథ'గొల్ల కథ'.రచయిత కె.రాంమోహన్ రాజు.నిరు పేదకు దేనికీ ఎప్పుడూ ఎక్కడా ఎవరూ సాయపడని తీరులో గొల్ల బుచ్చయ్య పడే సంఘర్షణను పాఠకులు అనుభవించవచ్చు.పల్లెల్లో తమను అన్యాయం చేసిన బూర్జువాల నుండి తమ మందను ,తమను గొల్ల కురుమలు తిరగబడి కాపాడుకోవడం ఎట్లాగో చెప్పే కథ'శివసత్తి శక్తి'.దీని రచయిత అల్లం రాజయ్య. ఈయన ప్రతిక్షేపించే వర్గ పోరాట దృక్పథం అద్భుతంగా పండింది ఈ కథలో.ఉత్పత్తి కులాల వ్యత్యాసాలను ,పశువుల పట్ల గల అమోఘమైన కారుణ్యాన్ని,మంత్రాల నెపంతో జరిగే గ్రామ కక్షలను శాస్త్రీయ దృక్పథం తో పరిష్కరించే కథ 'ఎర్రెద్దు'దీని రచయిత ఈ వ్యాస కర్త. సర్కసోళ్ల బతుకులు ఛిద్రమై పోయినప్పుడు ఉపకార గుణంతో ఆదించుకోడానికి సంఘజీవిగా ఆగమల్లు అనే గొర్లకాపరి తన మేకపోతును సర్కస్ వాళ్లకు ఇచ్చే జీవన సంబంధాల కథాబంధం'సర్కస్'.కథకుడు రావుల పుల్లారావు సర్కస్ ను చూపించిన పద్ధతి అపురూపం.మాజీ ప్రధాని బహుభాషా కోవిదులు, సాహిత్య వేత్త పి.వి.నరసింహా రావు గారు రాసినతెలుగు కథల్లో ఆణిముత్యం లాంటి కథ 'గొల్ల రామవ్వ'.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో ఓ కాంగ్రెస్ కార్యకర్తను రామవ్వ మనవరాలు మల్లమ్మ పక్కలేసుకొని ప్రాణాపాయం నుంచి ఎట్లా కాపాడిందో ఈ కథ తెలియజేస్తుంది.ఆఖరి కథా 'బిడ్డ పురిటి కొచ్చింది'.గొర్లకు బీమారి సోకినప్పుడు గొల్లలు తల్లడిల్లి పోయే తీరుకు,కటికలకు అమ్మినపుడు గొల్లల ప్రణావేశం,తురక వలీ సహజ ప్రవర్తన జమిలిగా వివరించే కథ ఇది.దీని రచయిత హనీఫ్ .కథన నైపుణ్యానికి ఇదో మచ్చుతునక.

ఈ కథలను ఆంటోనియో గ్రాంస్కీ ప్రవచించిన 'సబాల్టర్నిజం' దృక్పథంతో తో విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.పెత్తందారీ కులాలు(Elite cats) కింద అణచివేతకు గురవుతున్న కులం(non-elite cast)గా గొల్ల కురుమలు ఏయే ఒత్తళ్లకు లోనవతున్నది ఈ కథల్లో మనం స్పష్టంగా తెలుసుకోవచ్చు. విజ్ఞాన తత్త్వవేత్త ఆగస్టే కామ్టే చెప్పిన సామాజిక పరిణామా(Account of social evolution)నికి సంబంధించిన త్రిదశ నియమా(Law of three stages)లు వేదాంత (Theological),ఆధిభౌతిక(Metaphysical), సానుకూలత(Positive) లలో క్రమేణా యాదవుల సామాజిక స్థాయి నిర్వీర్యమైన తీరు వెనుక ఆధిపత్య శక్తు(Hegemonic Power)ల ఆగడాలను శివసత్తి రూపంలో ఎదుర్కొన్న తీరునూ ఈ సంకలనం వివరిస్తుంది. సంపదకు- భూమి కేంద్రమైన మధ్య యుగాల నుండి సంపదకు జ్ఞానమే మూలం అంటున్న నేటి 'జ్ఞాన సమాజ వ్యవస్థాపనా వాదం 'వరకు చూస్తే అణకువ(Humility)గల వారుగా గొల్ల-కురుమలు అనుభవిస్తున్న పరివేదన ఈ కథలకు సర్వత్రా స్వరమైంది.రెండు వేల ముప్పై హద్దుగా చెపుతున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సారభూతమైన విద్యా హక్కు (Right to Education ),ఉపాధి హక్కు(Right to Employment), సాధికారతా హక్కు (Right to Empowerment)లు ఒక రాజకీయ డిమాండుగా యాదవులు ముందుకొస్తున్న తరుణం ఇది.ఈ 'వేపకాయంత నిజం'కథా సంకలనం మార్క్సిజం అందించిన చైతన్యం తో,పూలే అంబేద్కరిజంలు చూపే దళిత బహుజన వాదాన్ని ముందుకు తీసుకుపోతుంది. ఉన్నత వర్గాలు చెపుతున్నఉత్త 'జోలి'(ముచ్చట)కి ఊకొట్టడం ఆపాలని గొల్లకురుమలను చైతన్యపరుస్తుంది. విద్యా ఉపాధి రంగాల్లో, విజ్ఞాన పరిశోధనల్లో దూసుకెళ్లినపుడే తమ అస్తిత్వానికి మనుగడతో పాటు సాంఘిక మర్యాద వర్ధిల్లుతుందని చెపుతుంది. యాదవుల సాంస్కృతిక రాజకీయాలను బలంగా ప్రభావితం చేసే వైపుకు ఈ సంకలనం దృష్టి సారించింది. ప్రాపంచిక వాస్తవాధీన రేఖ వద్ద యాదవులను నిలబెడుతుంది. తమ గురించి తాము మరియు ఇతర సృజన మిత్రులు రాసిన కొన్ని కథలతో ప్రచురించిన ఈ వేపకాయంత వెర్రి సంకలనం టాగూర్ చెప్పినట్టు

' Prose is ever the doer' అనే సాహిత్యోక్తికి ఆచరణపత్రంగా నిలిచి రసావేశం కంటే మిక్కుటంగా భౌతిక సత్యాల ప్రోదిని సాహిత్య క్షేత్రాలకు చరిత్రకు ప్రసరిస్తుంది.



- డా.బెల్లి యాదయ్య
9848392690

## భారతీయ కవిత

### పురాతన శిలలు

నునుపైన తెల్లని గుండ్రని ఆదిమ శిలలు
చాలా దూరం నుంచే వచ్చి వుంటాయి
ఈ ఏ సీ రెస్టారెంట్ నునుపైన కిటికీ ఫ్రేమ్ లో
కుదురుకోవడానికి –
" మహీ నది విశాలమైన ఒడ్డున మేము
ఇలాంటి రాళ్ళతోనే ఆడుకున్నాం"
అని నాయిన మాతో అనే వాడు.

కరెంట్ పోయినపుడు మామిడి చెట్టు కింద
మేము నిప్పు రవ్వల కోసం ఇలాంటి రాళ్ళనే
రాపిడి చేసి
ఆ వెలుతురులో స్నేహితుల కళ్ళల్లోకి చూసిన
ఆ సాయంత్రాలు నాకు గుర్తున్నాయి
ఆ స్నేహితులు ఇప్పుడంతగా గుర్తుకు లేరు

పెళ్ళయాక మేము మొదటి యాత్ర చేసినపుడు
దూరాన వున్న నార్బులింగ్కా ధ్యానస్థలిలోని
ఒక నిశ్శబ్ద ఉద్యానవనం దగ్గర ఇలాంటి రాళ్ళనే
చూశాను
కొంత చెరిగిన రాతలున్న అవి ఓ చోట ఒద్దికగా
పేర్చబడి
"ఓం పద్మే హం'★ అనే మాటలను
శ్వాసిస్తుండగా–

అంతకు చాలా యుగాల క్రితం
చిమ్మ చీకటి గుహల్లో
ఆదిమ మానవులు ఇవే రాళ్ళనుంచి నిప్పును
రాజేసుకుని వన్య మృగాల కళ్ళల్లోకి చూసే వారు

ఇవే రాళ్ళు
నిప్పు పుట్టక ముందే వుండేవి
ఇంకా అంతకు ముందు కూడా ఉండేవి
మనకు పూర్వమే.
(★"ఓం మణి పద్మే హం" అనేది ఆరు మాత్రల
ప్రసిద్ధ బౌద్ధ మంత్రం)

గుజరాతీ మూలం & ఆంగ్లానువాదం:
మెహల్ దేవ్ కాలా
తెలుగు సేత: దర్భశయనం శ్రీనివాసాచార్య



## విశ్వగురు ఆకాంక్ష

సకల జన సంక్షేమమను
ఆకలెక్కువ కలి కాలానికి
సమత్వమే తనకు మక్కువ .
సరి న్యాయం తన ధర్మమంటున్న వేళ :

అనాది ధర్మమొకటున్నదనీ
దేశ కాల మానాల కతీతంగా
యుగాల కిందట ఎక్కడ ఉన్న వాళ్ళక్కడ

ఎగుడు దిగుడుగా ఎల్లప్పటికీ ఉండడమే
లోక నీతి, రీతి కావాలని ----

తర్కాతీతులైన శవ మానస సమూహమే
దానికి తిరుగులేని సాక్ష్యమనీ
కలియుగ లోపాలను సవరించాలనీ
అది యావద్విశ్వానికి ఇలా వర్తించాలని :
ఆది ధర్మం అప్రశ్నితంగా సాగిపోను
సతులుగా చితి ముద్దులాడను రూప్
కన్వరొకటే చాలదనీ

అభినవ గురుధర్మ మేదో ఆచంద్ర
తారార్కమై నిలిచి పోను
ఇంద్ర కుమార్ మేఘ్వాలొక్కడే సరిపోదని ----

ఒక్క ఆలిసమ్మ, ఒక్క రోహిత్ఒ, ఒక్క ప్రణయ్
మీదుగా వెళ్ళిపోయిన ధర్మ రథచక్రాల సవ్వడి
సకల లోకపు చెవుల కింపుగ
స్వర మూర్ఛనలాలకించే మహద్భాగ్యానికి వాళ్ళు
మాత్రమే చాలరనీ ----
ఆర్ష ధర్మం నాల్గుపాదాలపై

నిక్కి నీల్గుతు నడిచిపోను
ముందు కుడి కాలికింద ఎవ్వరో ఒక్క మహిళ
ఎడమ చక్రం కింద ఒక దళితురాలు
వెనక కుడి ఎడమ చక్రాల గతికి
ఒక్కసంచార జాతి సరి తూగరనీ ---

ధగద్ ధగ ధగలతో మెరిసిపోతూ
విశ్వగురు భావి మహోజ్వల
మహాప్రస్థానపు నీడలో మలిగిపోగల
విశాల హృదయులిపుడు కావాలనీ--

మనిషి మలినాన్నెత్తిపోసే
స్వచ్ఛమైన స్వధర్మాచరణలోనే
జన్మ ధన్యంచేసుకోగల అస్పృశ్యులు
తిరిగి రావాలనీ - --
సాటి మనుషుల ఉసురుతో
మోక్ష దాహం తీర్చగలిగే
మన్వంతరాలకు మరలివెళ్ళే ముక్తి మార్గం
ఆది అంతం లేని ధర్మాచరణలోనే సాధ్యమనీ
నిరవధిక ధర్మం నింగి చేర్చను నియమించబడిన
రోదశీ నౌకలకు సైతం స్త్రీ , దళిత శ్రామిక



జన రక్త తర్పణం కావాలని - --

విద్యాసాగర్ అంగలకుర్తి
హైదరాబాదు

గమనిక : గతంలో ఈ పేజీలో తన పేరుతో ప్రచురించిన 'మరణం అంచున వున్నవాడి ప్రశ్న' అనే కవిత తన రచన కాదని బహుశ అది ఒక మణిపురి కవితకు తాను చేసిన అనువాదమని రచయిత తెలియజేస్తున్నారు.

## అస్తిత్వ వేదన, సామాజిక చైతన్యం

ప్రాచీన కాలం నుండి ఆధునిక సాంకేతిక యుగం వరకు సమాజం ఎంత పరిణామం చెందినప్పటికీ, స్త్రీ జీవితం మాత్రం ఇంకా అనేక సంకెళ్ల మధ్యే కొట్టుమిట్టాడుతోంది. శైలజ గారి కవిత్వం కేవలం భావోద్వేగాల వ్యక్తీకరణ మాత్రమే కాదు, అది ఒక సామాజిక దర్పణం. పుట్టినప్పటి నుండి మరణం వరకు స్త్రీ పోషించే వివిధ పాత్రల వెనుక ఉన్న నిశ్శబ్ద రోదనను, అణిచివేతను ఆమె అక్షరబద్ధం చేశారు.అడుగడుగునా జీవన్మరణ పోరాటమే / అనుక్షణం అవమానాల పరంపరే / బతుకమ్మ జాలి దయ లేని / సజీవ కళేబరాలతో సహజీవనమే.కవయిత్రి తన కవితలో స్త్రీ జీవితాన్ని "జీవన్మరణ పోరాటం"గా అభివర్ణించారు. స్త్రీకి బయటి ప్రపంచంలోనే కాదు, కుటుంబం అనే వ్యవస్థలో కూడా అవమానాలు ఎదురవుతూనే ఉన్నాయి. చైతన్యం ఉన్న మనిషిని "సజీవ కళేబరం"గా మార్చేసే సామాజిక పరిస్థితులపై ఆమె ఎక్కుపెట్టిన విమర్శ ఇది. సమాజం ఆమెను ఒక వ్యక్తిగా కంటే, ఒక వస్తువుగా లేదా బాధ్యతల మోతగా మాత్రమే చూస్తోందనే ఆవేదన ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది.ప్రకృతికి నేనంటే పరిహాసమే/ పురుష సంతానం పట్ల పక్షపాకమే/ నా సర్వస్వాన్ని అర్పించి/ నన్ను తనకు సమర్పించుకోమంటుంది.ఈ పంక్తులు పితృస్వామ్య వ్యవస్థలోని లోతైన వివక్షను వేలెత్తి చూపుతున్నాయి. జీవ గమనానికి స్త్రీ మూలమైనప్పటికీ, సమాజం పురుష సంతానానికి ఇచ్చే ప్రాధాన్యతను, స్త్రీ పట్ల చూపే చిన్నచూపును కవయిత్రి నిలదీశారు. తన సర్వస్వాన్ని ధారపోసినా, తిరిగి ఆమెకు దక్కేది పరిహాసమే కావడం గమనార్హం.నేను పెట్టిన బిక్షే/ పాలు తాగి రొమ్ము గుద్దే/ పైశాచిక ప్రవృత్తి ఎందుకు నీకు?/ వడ్ల గింజతో ఊపిరి తీస్తావు / జిల్లేడు పాలతో జీవన్ముక్తి కలిగిస్తావు / ఆధునిక యంత్ర పరికరాలతో/ వెతికి మరియు ఉరితీస్తావు.పాత రోజుల్లో "వడ్ల గింజ" లేదా "జిల్లేడు పాలతో" ఆడపిల్లల ప్రాణాలు తీసే అనాగరిక పద్ధతులు ఉండేవని, కానీ నేడు ఆధునిక యంత్రాలతో (Scanning/Feticide) గర్భంలోనే ఆమెను ఉరితీస్తున్నారని చెప్పడం కవయిత్రి సామాజిక స్పృహకు నిదర్శనం.స్త్రీ పెట్టిన భిక్ష (జన్మ) వల్లే మనుగడ సాగిస్తున్న పురుషుడు, తిరిగి ఆమెనే హతమార్చడంలోని వైరుధ్యాన్ని "పాలు తాగి రొమ్ము గుద్దే" నైజంగా అభివర్ణించారు.తలంబ్రాలతోనే బతుకు తెల్లారిందని/ సప్తపది పేరుతో సర్వం సమసి పోయిందని / అతని ఆశల యజ్ఞానికి/ బలి పశువును నేనయ్యానని/ బాధ్యత లేని బంధం మధ్య / డొల్లగా మారానని.వివాహ వ్యవస్థలో స్త్రీ తనను తాను ఎలా కోల్పోతుందో శైలజ గారు కవిత్వీకరించారు.ఏడు అడుగుల బంధం ఆమె సర్వస్వాన్ని దహించివేసే "ఆశల యజ్ఞం"గా మారిందని, ఆమె ఆ యజ్ఞంలో కేవలం ఒక "బలి పశువు" మాత్రమేనని చెప్పడం అత్యంత బాధాకరం.బాధ్యత లేని బంధాల మధ్య స్త్రీ ఒక "డొల్ల"గా మిగిలిపోవడం అనేది నేటికీ అనేక కుటుంబాలలో కనిపిస్తున్న చేదు నిజం."నిన్న నేను లేను, రేపు ఉండను" అనే మాటల్లో ఒక అస్థిరత కనిపిస్తుంది. గడియ గడియకు మృత్యువు తొంగిచూస్తుండటం అంటే, అది శారీరక మరణం మాత్రమే కాదు, ఆత్మగౌరవం చనిపోవడం కూడా కావచ్చు. సమాజం ఆమెకు ఇచ్చే గుర్తింపు లేకపోవడమే "ఉన్నా లేనట్లే" అనే భావనను కలిగిస్తోంది.మామిడాల శైలజ గారి కవిత్వం కేవలం కన్నీటి గాథ కాదు, అది ఒక హెచ్చరిక. స్త్రీ హృదయంలోని అంతర్లీన వేదనను సమాజానికి వినిపించే ప్రయత్నం. ఈ కవితా వికాసం నేటి మహిళలకు తమ హక్కుల పట్ల, అస్తిత్వం పట్ల చైతన్యాన్ని కలిగిస్తుందని ఆశిద్దాం. స్త్రీని కేవలం ఒక పాత్రగా కాకుండా, ఒక మనిషిగా గౌరవించే రోజు రావాలని శైలజ కవిత్వం ఆకాంక్షిస్తోంది.



డా.పూసపాటి వేదాద్రి
9912197694

# తెలంగాణా జానపద పాట

తెలంగాణ సంస్కృతిలో భాగంగా సామాన్య ప్రజల పలు కుబడుల నుండి జాలువారిదే జానపదం అది వారి కష్టములలో సుఖములలో పండగల్లో సంస్కృతిలో తనకు తానే ఒదిగి పొదగబడి ఉంటుంది

జానపదం వర్ణన:

ఓ తల్లి పిల్లవాడిని తన పొత్తిళ్లలో అత్తుకొని పాడే పాటవు తడి అలుపొచ్చిన శరీరానికి చెమట చుక్క ముత్యంలా మెరిసి తాను ప్రకాశితం అవుతుంది అధికారులను నిలదీయుటకు చైతన్య గీతికలో పాలుపంచుకుంటుంది.పెళ్లిలో ముందుకు నడిపే సారథి అయి సంస్కృతిని నేను నడుపుతున్నానని చెరగని ముద్ర అవుతుంది. మన ఈ జానపద పాట అత్తారింటికి వచ్చిన కోడలు ఎదుర్కొనే సమస్యలకు తానై సమాధానం చూపుతూ కుటుంబ వ్యవస్థను కాపాడే చుక్కాని అవుతుంది.

ఈడొచ్చిన పడుచుకు పడుచువాని ప్రేమను ఆరాధించే పల్లవుతుంది .సరాగాలను పంచేరాగాన్ని ఎంచుకొని ఆనంద హరివిల్లును తాకి పులకరించిన వర్ణాలను అందరికీ పంచుతుంది.

జానపదం వస్తువు:-

జానపదానికి వస్తువు ఏదైనా అది పెద్ద పెద్ద ఆర్భాటాల వాయిద్యాలను వెతకకుండానే పేదవాడు స్వయంగా చేసుకున్న తంబురానో, డోలో మరేదైనా అందులోనే నేనున్నానంటూ వాటి సన్నని తీగల అంచులను తాకగానే జానపదం మురిసిపోయి లాలిత్యాన్ని మొలకపోస్తూ తన గాంధర్వాణి అందిస్తూ అలరిస్తుంది. తన రూపం పంట పొలాల ఆకుపచ్చని అంచులలో అందరితో కలిసిపోయి, కల్మషాల కల్పులను తొలగిస్తూ శ్రమైక జీవనాన్ని పంచుతూ, నడుము వంచి పని చేస్తూ నలుగురికి అన్నాన్ని పంచగలదని నిరూపిస్తున్నది .

ఆకుపచ్చని పంట పొలాల నడుమ జాలువారే నదీమత రంగాల నురుగులను,పాలపొంగులను కలగలుపు కొని, కోకిల రాగాలను కలుపుకొని, గజరాజులను నడకలను, సింహాల గర్జనలను పలకరిస్తూ.... లేడి పిల్లల చురుకుదనాన్ని చూపుతూ ఇంద్రధనస్సుల వర్ణాలను పంచే జనపదం. అమ్మమ్మల కథల సారమై హరిదాసుల భక్తి చింతనలై, ఆలయాలలో పాడే భజనలై,కొడుకుకు తండ్రి చెప్పే జీవన పాటై,గురువు శిష్యులకు అందించే విజ్ఞాన శాస్త్రమై వెలుగొందుతుంది తెలంగాణ జానపదం.

చైతన్య గీతం, జానపదం:-

ఉద్యమాలకు ఊపిరిలోదుతూ, పండు ముసలి అయిన పడుచు పిల్లదైనా పదం పదం కలిసి పాటగా మారి ఉద్యమ సంద్రంలో తాను ఒక అలగా ఎగిసిపడగలదు. చైతన్య దీప్తి వెలుగొంద గలదు.

ఆధ్యాత్మిక గీతం జానపదం :-

ఆధ్యాత్మిక వింతనకు జానపదం తన తాత్వికతను, ఒక ప్రత్యేక ముద్రను వేసింది సూర్యోదయపు మేల్కొలుపుల కోసం గుడిగంటగా మారింది.జీవితపు ఒడిదుడుకులను తట్టుకొని వెలుగులు పంచే చిరు దివ్వె అయింది. సాయంత్రాన స్వాంతన చేకూర్చే పిల్ల గాడ్పు అయింది.రాత్రి సమయాన నిద్రపుచ్చే జోల పాటగా మారింది .

పని తో పాటు జాన పద పాట :-

పొట్ట చేత పట్టుకొని పంట పొలాల కోతలకు పోయిన మనుషులను దగ్గర చేసే దప్పు పాటల మోతయ్యింది. పెయ్యంత పచ్చిపుండై విశ్రాంతినాశించే సమయాన నీ తోడంట నేనున్నానంటూ తానై మూలిగే అలసిన ప్రాణానికి మువ్వల గీతి అయ్యి ఒక కొత్త పాటగా తనను తాను ఆవిష్కృతమైంది.

పాటకు పదిలమైన స్థానం:-

దూరాన ఉన్న కొడుకును తన కౌగిట హత్తుకుని ఆత్మీయతను పంచే పూలపాన్పు అయ్యింది. బాధ్యతను మోసే పెనిమిటికీ,భార్య తుడిచే చీర కొంగ అయ్యింది .ఆకలిగా ఉన్న తాతకు అడగకుండా ఇచ్చిన సద్దన్నంకూడైయ్యింది .పెద్దమ్మను పాటల పెద్దమ్మగా ముందు వరుసలో కూర్చోబెట్టి పోటీల పాటల కచేరీకి పరిచిన తివాచీ అయ్యింది .



జీవపదం జానపదం :-

బావ మరదళ్ళు తాతా-మనమరాలు కొంటె చూపులు కోనంగి చేష్టలు, అద్దాల రవికలు, కోరమీసాలు ఇలాంటి పదాలన్నీ జానపదంలో ఇమిడి పోయి ,తాను సైతం అంటూ గజ్జ కట్టి ఆట ఆడాల్సిందే. కొంటెతనముతో ఒకరినొకరు వయలు ఒలుక పోసుకుంటూ పాడే పాటలు ఎక్కువగా జానపదంలో కనిపిస్తాయి.

కొత్త జానపదం పుట్టుక :-

కొసరంత కోపం వచ్చిన చిన్నని నవ్వుతో పటాపంచాలవుతుంది లేదా మళ్లీ మరో జానపదం అయ్యి తన కోపానికి తాపాన్ని వెతుక్కుంటుంది. కొత్త పాటగా రూపుదిద్దుకుంటుంది.

పేరంటాలలో జానపదం :-

అవ్వ నువ్వు పదం బాగా పాడుతావులే అబ్బా నీకన్నాన్నా , ఆ...నాకు యాద వస్తాయి అంటూనే బరికి సిద్ధమైన పోటీ తత్వం అందులో కనబడకుండానే కనబడుతుంది. పెద్దదానవంటూ గౌరవిస్తూనే అందుకునే పాటకు కోరస్ ను వినయంగా అందించిన ఆ సమయంలో కొత్త జాన పద పాటతానై పుట్టి అక్కడ పరిసమాప్తమవుతుంది.

స్త్రీ " ఆరాధ్య దైవం " జానపదం:-

కష్టాల కన్నీళ్ళ కడలిని ఎలాగైనా ఈదగా తప్పదని బిడ్డల ఆలనా పెనిమిటి కష్టాలను వడబోయక తప్పదని తెలిసిన ఆమె...

దానయ్య దానయ్య
దానయ్య మావ

దాగుడుమూతలేలయ్య || 2 ||
దంపుడు బియ్యం తెస్తినిర
దంచేదాగ ఆగయ్య || 2||
దండమీద నీకోసం కొత్తంగిని
దాస్తీరా
కోపం ఎందుకు రా మామయ్య
|| 2 ||
దానయ్య దానయ్య
దానయ్య మావ
దాగుడుమూతలేలయ్య || 2 ||

అంటూ అప్పటికప్పుడు స్త్రీ ల నోటిలో రూపుదిద్దుకున్న పాటలు ఎన్నో ఎన్నెన్నో.

జానపదం ప్రచారం:-

జానపద పాటలు ప్రచారంలో అలసత్వానికి గురవుతున్నాయి అని అనడంలో సత్య దూరం లేదు.ప్రభుత్వ పక్షం నుండి కూడా ఎన్నో చర్యలను తీసుకొని జానపదంపై ఇంకా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉంది. పల్లె పాటలన్నీ ఇంకా మౌఖికంగానే ఉన్నాయి. అవి ప్రచురణకు లోను కావడం లేదు. జానపదంపై పరిశోధన చేసే వారికి ప్రత్యేక రాయితీలను అందించి ప్రభుత్వం జానపద పురోగతికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉన్నది.

జానపదం సామాజిక మాధ్యమం :-

నేడు ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఫోను పేరిట సామాజిక మాధ్యమం రాజ్య మేలుతుంది. ఆ రాజ్యమేలుతున్న సామాజిక మాధ్యమంలో జానపద పాట కొంత మేరకు తన స్థానాన్ని పదిల పరుచుకుంటున్న మాట వాస్తవమే . నూతన రంగంలో జానపదం ఒక్కప్పటి కన్నా నేడు తనను తాను మెరుగుపరుచుకుంది.

సినీ రంగం జానపదం ;-

సినీ రంగంలో తెలంగాణ యాసను సంతరించుకున్న జానపద కి ప్రత్యేక గుర్తింపు ఉంది. తెలంగాణ మొత్తంలో ఏ జిల్లా ప్రాంతానికి చెందిన ఆయా యాసలతో కూడుకున్న జానపద పాటల సంగ్రహణను చేపట్టాల్సిన అవసరం ఉన్నది .

జానపద పాటల లో పెళ్లి పాటలు వ్యవసాయ పాటలు ఆడవారి పాటలు విప్లవ పాటలు చైతన్య పాటలు వంటివి ఎన్నో ఇంకా ప్రజల నోటి పాటలలో నిక్షిప్తమై ఉన్నాయి. అప్పుడప్పుడు నాలుకలపై నాట్యంచేస్తున్నాయి.

పూర్వపు జానపద గీతాలు ;-

అమ్మమ్మ పాటలు,తాతయ్య తాత్విక గీతాలు, పల్లె వనంలో నారు పాటలు, కలుపు పాటలు ఇలా ఎన్నో ఎన్నెన్నో పూర్వపు గీతాలుండేవి .అన్నకు పెండ్లి జరుగుతుందంటే వచ్చే వదినపై కొంటెగా పాడే పాటలు ముందుగానే నేర్చుకొని పాడేవారు. ఆడవారి శుభకార్యాలలో పది పాటలు పాడితే గాని ఆ కార్యక్రమాలు పూర్తి అయ్యేవి .కేజీ నుండి పీజీ వరకు జానపద పాటల విశిష్టతను గురించి తెలిపే పాఠ్యాంశాలను చేర్చాల్సిన అవసరం ఉంది .

పల్లె పదాలు నిరక్షరాస్యుల పెదవి చాటున దాగి ఉన్న పాటలను పాట రూపంలో ముద్రణ రూపంలో తీసుకురావడానికి ప్రభుత్వం కంకణబద్ధం కావాలి. కూని రాగాల నుండి అంతర్జాతీయ స్థాయిలలో మన తెలంగాణ జానపద పాట గుర్తింపును ప్రభుత్వం తన భుజస్కందాలపై వేసుకొని గుర్తింపు తీసుకు రావలసిన అవసరం ఉంది.

ప్రభుత్వం నుండే కాకుండా తెలంగాణలోని ప్రతి ఒక్కరూ జానపద పాటల మాధుర్యాన్ని ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను.



సాక హరీష్ బాబు,
PGT తెలుగు ఉపాధ్యాయులు,
తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ,
నారాయణపేట, 9493603594

# మల్లారం ముద్దుబిడ్డకు జాతీయ గుర్తింపు

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మల్లారం చిన్నారికి చోటు
## 52 సెకన్లలో 39 నగరాల మారుపేర్లు చెప్పి అబ్బురపరిచిన ప్రాజ్ఞాత్మిక




**హనుమకొండ/భీమదేవరపల్లి, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :**
తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలిక పెద్ది ప్రాజ్ఞాత్మిక తన అసాధారణ జ్ఞాపక శక్తితో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ప్రతిష్ఠాత్మక 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్' ద్వారా అధికారికంగా 'ఐబీఆర్ అచీవర్' టైటిల్‌ను కైవసం చేసుకుంది.
ఫిబ్రవరి 17, 2021న జన్మించిన ఈ చిన్నారి, కేవలం 52 సెకన్ల వ్యవధిలో భారతదేశంలోని 39 నగరాల పేర్లను వాటి భౌగోళిక మారుపేర్లతో సహా స్పష్టంగా చెప్పి రికార్డు సృష్టించింది. ప్రాజ్ఞాత్మిక చూపిన ఈ వేగం, జ్ఞాపకశక్తిని పరిశీలించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ యాజమాన్యం ఫిబ్రవరి 24, 2026న ఈ రికార్డును ధృవీకరించింది.
ఈ ఘనతకు గుర్తుగా మార్చి 13, 2026న ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ బిస్వరూప్ రాయ్ చౌదరి సంతకంతో కూడిన అధికారిక సర్టిఫికేట్‌ను చిన్నారికి అందజేశారు.
ఇంత చిన్న వయసులోనే జాతీయ స్థాయి గుర్తింపు సాధించిన ప్రాజ్ఞాత్మికను గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఈ విజయం మల్లారం గ్రామానికి గర్వకారణమని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా 'ఉల్లాస్' పరీక్షలు




**ములుగు, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :**
అక్షర వెలుగుల దిశగా అడుగులు జిల్లాలో ఘనంగా 'ఉల్లాస్' పరీక్షలుజిల్లాలో 3,924మంది నిరక్షరాస్యులకు నిర్వహించిన 3వ తరగతి స్థాయి పరీక్ష
జిల్లా యంత్రాంగం పర్యవేక్షణలో విజయవంతంగా కార్యక్రమం నిర్వహించారు.
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో నిరక్షరాస్యతను నిర్మూలించడమే లక్ష్యంగా చేపట్టిన 'ఉల్లాస్' (ULLAS) అక్షరాస్యత కార్యక్రమం నేడు ఉత్సాహంగా సాగింది. జిల్లాలోని 10 మండలాల పరిధిలో గల 182 లొకేషన్లలో ఈ పరీక్షలను నిర్వహించారు. గతంలో జిల్లాలో అక్షరాస్యత కార్యక్రమం కింద పేరు నమోదు చేసుకున్న 8,150 మంది నిరక్షరాస్యులలో, మొదటి విడతగా నేడు 3,924 మంది అభ్యర్థులు 3వ తరగతి స్థాయి సామర్థ్య పరీక్షకు హాజరయ్యారు.అదనపు కలెక్టర్ పర్యవేక్షణ అదనపు కలెక్టర్ ఎం. సంపత్ రావు ఈ పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. వయసుతో నిమిత్తం లేకుండా చదువుకోవాలనే పట్టుదలతో పరీక్షకు హాజరైన వారిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.పాల్గొన్న అధికారులుఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిఆర్డిఓ ఎం. శ్రీనివాస్ రావు,
అదనపు డిఆర్డిఓ గొట్టె శ్రీనివాస్, డిఇఓ సిద్ధార్థ రెడ్డి జిల్లా ఉల్లాస్ నోడల్ అధికారి కృష్ణ బాబు, అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ అధికారి వేణుగోపాల్,జిల్లా సమాఖ్య అధ్యక్షులు పద్మ తో పాటు డిపిఎం లు, ఏపిఎం లు, సిసి లు, విఓఎ లు, కమ్యూనిటీ సభ్యులు, సంబంధిత మండలాల ఎంఈఓలు, సర్పంచులు పంచాయతీ సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
వృద్ధాప్యంలోనూ అక్షరాలు దిద్దుతూ, తమ సంతకాన్ని తామే పెట్టుకునే స్థాయికి చేరిన అభ్యర్థుల ఉత్సాహం ఈ కేంద్రాల్లో స్పష్టంగా కనిపించింది.

# మధిరలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మధిర మార్చి 29, వుదయం ప్రతినిధి:**
తెలుగువారి ఆత్మగౌరవం,బడుగు బలహీనవర్గాల సంక్షేమం, మహిళలకు సమున్నత ఆర్థిక,సామాజిక భద్రతల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాల క్రితంఆవిర్భవించించిందని, ఖమ్మం టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రామనాథం స్వర్గీయ యన్.టి.ఆర్. విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ, పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని దాదాపు అన్ని జిల్లాల్లో ఘోరంగా మట్టికరిపించి, తొలి కాంగ్రేసేతర ముఖ్యమంత్రి గా అన్న నందమూరి తారక రామారావు సారథ్యంలో టిడిపి అధికారాన్నికైవసం చేసుకుందని గుర్తుచేసారు.రెండు రూపాయలకు కిలో బియ్యం, పేదవారికి ఇళ్లు,జనతా వస్త్రాలు లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నేటికి యన్.టి.ఆర్.నిలిచిపోయారని కొనియాడారు.చంద్రబాబు కూడా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని,వారి స్ఫూర్తితో కార్యకర్తలందరూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఉద్బోధించారు.రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ,పార్టీ ఆవిర్భావం నుండి అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా పేద ప్రజల బలహీన వర్గాల ప్రయోజనమే పరమావధిగా పార్టీ కృషి చేస్తున్నదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ని భూస్థాపితం చేస్తామన్న వాళ్లే కనుమరుగై పోయారని,ఎద్దేవా చేసారు.
జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ లో కూడా పూర్తి స్థాయిలో పార్టీ పునర్నిర్మాణ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ మాట్లాడుతూ, భారతదేశ రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంతరించుకున్నదని, తెలుపుతూ మొదటి సారి లోకసభలో ప్రధాన ప్రతిపక్షహోదా సాధించటం,
స్వర్గీయ బాలయోగిని లోకసభలో స్పీకర్ గా ఎన్నుకోవడం, రాష్ట్ర అసెంబ్లీలో దళిత మహిళ ప్రతిభా భారతిని స్పీకర్ గా ఎంపిక చేసుకోవడం, రాష్ట్రపతి గా స్వర్గీయ అబ్దుల్ కలాంని ఎన్నుకోవడంలో ప్రధాన భూమిక పోషించటం జరిగిందన్నారు.ఎన్టీఆర్ ఆశయాలకనుగుణంగా చంద్రబాబు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారని, కొనియాడారు.
మల్లాది హనుమంతరావు,మార్నీడి పుల్లారావు, సట్టు వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ స్వర్గీయ యన్.టి.ఆర్. ఆశయసాధన కోసం అందరమూ పునరంకితులమౌదామని తెలుపుతూ టిడిపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నుండి కౌన్సిలర్లు గా గెలుపొందిన వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు (బాబు), ములకలపల్లి వినయ్, బోడేపూడి రేవతి లకు డాక్టర్ రామనాథం,వాసిరెడ్డి ప్రకాశరావు, చేకూరి శేఖర్ బాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అంబేద్కర్ సెంటర్, చేకూరి రవి ఇంటివద్ద, రిక్రియేషన్ క్లబ్ సెంటర్, 17వ వార్డు సెంటర్,జిలుగుమాడు సెంటర్లలో వున్న నందమూరి తారక రామారావు విగ్రహాలకు డాక్టర్ రామనాథం,మల్లాది హనుమంతరావు, చేకూరి శేఖర్ బాబు,వంకాయలపాటి బాబు,చటారి ముసిలి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దురిశాల ఆనందరావు,
గడ్డం రమేష్,యలమంచిలి శివ, దేవభక్తుని వెంకట్, కర్నాటి శ్రీనివాసరావు,ఈదర వెంకటేశ్వరరావు, చౌదరి, వాసిరెడ్డి ఈశ్వర్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, సూర్యదేవర భద్రయ్య, వట్టికొండ రామమోహన్ రావు,చావా శివాజి, వాసిరెడ్డి సూర్యప్రకాశరావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు,చెన్నం స్వామి, వేల్పుల కొండ, రావూరి రంగయ్య, వీరవల్లి కోటేశ్వరరావు,అనుమోలు సతీష్,పాశం రామనాథం,కోనేరు రాణి,మాధవరావు, చటారి ముసిలి,జమ్ముల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**చండూరు, మునుగోడు మార్చి 29 (వుదయం):**
అసెంబ్లీలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్య, నీటిపారుదల, రహదారుల అంశాలపై విస్తృతంగా మాట్లాడారు. గత ప్రభుత్వం విద్య,వైద్య రంగాలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, టీచర్ల అసమాన పంపిణీ, ఆహార నాణ్యత లోపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యకు అధిక బడ్జెట్ కేటాయించి, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.నీటిపారుదల రంగంలో గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల రాష్ట్రం అప్పులపాలైందని, అనేక ప్రాజెక్టులు పూర్తి కాలేదని విమర్శించారు. డిండి, బ్రాహ్మణవెల్లంల వంటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి రైతులకు నీరు అందించాలని కోరారు. అన్ని నియోజకవర్గాలకు సమానంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.
రహదారుల విషయంలో ప్రాజెక్టుల్లో ప్రమాదకర మలుపులను సరిచేసి రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనుల పర్యవేక్షణకు స్వతంత్ర ఇంజనీర్లను నియమించాలని సూచించారు.

# పరీక్షల ఒత్తిడిని ఆత్మవిశ్వాసంతో గెలవండి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వర్ధన్నపేట, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :**
"పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే.. భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటే విజయం మీ సొంతమవుతుంది" అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యార్థినులకు పిలుపునిచ్చారు. 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం వర్ధన్నపేటలోని ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించారు.

**విద్యార్థులతో ముఖాముఖి**

విద్యార్థినులతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, వారి చదువు, పరీక్షల సన్నద్ధత మరియు హాస్టల్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో చదువుకోవాలని.. ఒత్తిడికి లోనుకాకుండా ఉండటానికి సరైన నిద్ర, పోషకాహారం మరియు వ్యాయామం తప్పనిసరి అని సూచించారు. సందేహాలుంటే వెంటనే ఉపాధ్యాయులను సంప్రదించాలని కోరారు. విద్యార్థుల్లో భయం పోగొట్టి ఆత్మవిశ్వాసం నింపేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీల్లో ప్రత్యేక అధికారులు ఈరోజు 'స్ట్రెస్ మేనేజ్‌మెంట్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. హాస్టల్ స్టోర్ రూమ్‌లోని సరుకుల నాణ్యతను, నిల్వ విధానాన్ని ఆమె స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీబీసీడీవో పుష్పలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, హాస్టల్ వార్డెన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ 'ప్లాటినం జూబ్లీ' వేడుకలు

**పాలిటెక్నిక్ విద్యే ఉన్నత శిఖరాలకు పునాది**
**– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**




**హనుమకొండ, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :**
వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కళాశాల ప్రాంగణంలో 'ప్లాటినం జూబ్లీ' వేడుకలను పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.
ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు నిలయం: కలెక్టర్ మాట్లాడుతూ, బీటెక్ విద్యార్థుల కంటే పాలిటెక్నిక్ విద్యార్థులకే ఆచరణాత్మక జ్ఞానం ఎక్కువగా ఉంటుందని, అందుకే వీరు త్వరగా స్థిరపడతారని కొనియాడారు. తన తండ్రి కూడా పాలిటెక్నిక్ చదివి ఉన్నత స్థాయికి చేరడం తనకి స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ. 28 కోట్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ...
సాంకేతికత మారుతున్న తరుణంలో విద్యార్థులు కొత్త నైపుణ్యాలను అలవర్చుకోవాలని,AI వంటి టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జ్ఞాపకాల సందడి 20 ఏళ్ల యువకుల నుండి 80 ఏళ్ల వృద్ధుల వరకు వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు దేశ విదేశాల నుండి తరలివచ్చారు. తమ పాత తరగతి గదుల్లో కూర్చుని విద్యార్థి దశ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో వసంతోత్సవ వేడుకలు





**మధిర మార్చి 29, (వుదయం ప్రతినిధి):**
అంగరంగ వైభవంగా మధిరలోని శ్రీరామాలయంలో భక్తుల కోలాహలం నడుమ శ్రీరాములవారికి సంబంధించిన వడ్లు దంచుట కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. వసంతోత్సవాల సందర్భంగా జరిగిన ఈ ప్రత్యేక వేడుకలు భక్తి, ఆనందాలతో నిండిపోయాయి.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ వంగవేటి రాజశేఖర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు నారాయణచార్యుల దంపతులు, శ్రీనివాస శేషాచార్యులు,నీలిమ దంపతులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.మేళ్లచెరువు వెంకటేశ్వరరావు దంపతులు, శివరాజు శ్రీనివాసరావు దంపతులు,పుల్లఖండం సత్యనారాయణ మూర్తి, అవధానుల భాస్కరశర్మ, చారుగుండ్ల ప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.మహిళా భక్తులు సాంప్రదాయ పద్ధతిలో వడ్లు దంచుతూ స్వామివారికి సేవలు అందించగా, ఆలయం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు శ్రీరాములవారి ఆశీస్సులు పొందుతూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

# టీడీపీ పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం

***ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు.**



**పర్వతగిరి మార్చి 29 ( వుదయం ప్రతినిధి ):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు రామసాని కృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు సమక్షంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి అన్న యన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అర్పించినారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు అన్నారం గ్రామ పార్టీ కార్యకర్తలు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నారం గ్రామంలో 200 మందికి అన్నదానం చేసారు.మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు మాట్లాడుతూ... నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అది 1982 మార్చి 29 వ తారీఖు ఒక సామాన్యుడు ఆనంద పడిన క్షణాలు, తెలుగు వాడి ఆత్మ గౌరవం ప్రపంచానికి చాటి చెప్పిన క్షణాలు, అన్న నందమూరి తారక రామారావు , పేద ప్రజల అభ్యున్నతి కోసం, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీ (టీడీపీ ) 1982, మార్చి 29న ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో స్థాపించబడింది. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం మరియు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా నిలవడం ఈ పార్టీ ముఖ్య ఉద్దేశం. పార్టీ ఆవిర్భావం తర్వాత, కేవలం తొమ్మిది నెలల్లోనే ఎన్టీఆర్ అధికారంలోకి రావడం భారత రాజకీయాల్లో ఒక సంచలనం సృష్టించింది అన్నారు."సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు" అనే సిద్ధాంతం తో మొదలై నేటికి(మార్చి 29 కి)44 సంవత్సరాలు అయిన సందర్భంగా అన్నారం గ్రామంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు రామసాని కృష్ణ ఆధ్వర్యంలో జెండా ఎగరవేయటం జరిగిందని మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు తెలిపారు.ఈ సందర్భంగా రామసాని కృష్ణ మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుంచి తాము క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేస్తూ వస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రాజకీయ పరిణామాల నేపథ్యంలో కొంత వెనుకబడి ఉన్నప్పటికీ, పార్టీపై ఉన్న అభిమానం తమ గుండెల్లో ఎప్పటికీ నిలిచే ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని, మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లూనావత్ బిక్ష నాయక్, జనగాం లక్ష్మణ్, గొల్లపల్లి మహేందర్, అలీసాబ్, ఎస్కే మైబెల్లి, దురిశెట్టి ప్రభాకర్, బుర్ర దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పరకాల మార్చి 29 (వుదయం ప్రతినిధి):**
నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, పరకాల నియోజకవర్గం వెలమవాడ లో ఉన్న టీడీపీ జెండా దగ్గర ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ చిత్రపటానికి, పూలమాల వేసి జెండా ఆవిష్కరించిన టీడీపీ పరకాల నియోజకవర్గం బాధ్యులు (కందుకూరి నరేష్), చిదురాల రామన్న .ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్ మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీని 1982లో స్థాపించిన ఎన్టీఆర్ గారు, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత. ఆయన రాజకీయాల్లోకి రావడం ప్రజాసేవ కోసం మాత్రమే. ఆయన పాలనలో అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలు అమలు చేశారు.ప్రధానంగా:పేద ప్రజల కోసం ₹2 కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టారుఈ కార్యక్రమం లో టీడీపీ మండలం అధ్యక్షులు, చిదురాల రామన్న ,ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శంకర్, బోయిని రాజశేఖర్, ఉపాధ్యక్షులు, బోలోజీ స్వామి, కార్యదర్శి, పసునూటి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి
## జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 30 (వుదయం ప్రతినిధి):**
సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 3890 కేసుల పరిష్కారం

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్*
సూర్యాపేట, మార్చి 29(వుదయం)
జిల్లా వ్యాప్తంగా ఈ నెల 28న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 3890 కేసులు పరిష్కరించబడినట్లు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లోక్ అదాలత్ లక్ష్యమన్నారు.
పరిష్కరించిన కేసుల్లోఎంవియాక్ట్, డీడీ కేసులు 1845, ఈ పిటి కేసులు 1463, ఐపీసీ కేసులు 498,ఎసు ఎల్ ఎల్కేసులు 84 ఉన్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర శాఖల సమన్వయంతో ఈ కేసుల పరిష్కారం సాధ్యమైందని ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కలెక్టరేట్ లో ప్రజావాణి - గిరివాణి ప్రోగ్రామ్



**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**ములుగు, మార్చి 29 (వుదయం ప్రతినిధి) :**
సోమవారం రోజున ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం రోజున ఐటీడీఏ ఏటూరు నాగారం లో నిర్వహించే గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈనెల 30వ తేదీన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.
జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఘనంగా 'కాంగ్రెస్ జెండా పండుగ'



**హనుమకొండ టౌన్, మార్చి 29 (వుదయం ప్రతినిధి):**
హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున 'కాంగ్రెస్ జెండా పండుగ' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ హాజరై, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ సైనికుల్లాపనిచేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, సేవా భావమే కాంగ్రెస్ సేవాదళ్ బలమని ఆయన కొనియాడారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు కీలక నేతలు తాళ్లపల్లి రాజు (హన్మకొండ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు)ఏరుకొండ రవీందర్ గౌడ్ (పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు)పల్లపు యాదగిరి (రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్)నెట్టె బాలరాజు (జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సేవాదళ్) తాటికొండ ప్రసాద్ (జిల్లా జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ సేవాదళ్)బిరుదు రాజు శ్రీధర్ రాజు (సోషల్ మీడియా విభాగం, హన్మకొండ జిల్లా సేవాదళ్)ధూమాల కిషోర్ (పరకాల మండల సేవాదళ్ అధ్యక్షులు)మేకల రవీందర్ (హసన్‌పర్తి మండల సేవాదళ్ అధ్యక్షులు) సీనియర్ నాయకులు సముద్రాల సోమయ్య, జిల్లెల్ల కృష్ణమూర్తి తో పాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డిలో 31 న ఉద్యోగ మేళా




**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల కామారెడ్డి లో టి యస్ కె సి ఆధ్వర్యంలో టాస్క్ సౌ జన్యంతో ప్రముఖ కంపెనీలైన శ్రీరామ్ ఫార్చ్యూన్, ముత్తుట్ ఫైనాన్స్, క్రిస్ ఫైనాన్షియల్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ లో ఉద్యోగాల కొరకు ఈ నెల 31 మంగ ళవారం రోజు కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు ఏదైనా ఇంటర్ , డిగ్రీ, బీటెక్ , బీఫార్మసీ, పి జిలో 50% మార్కులు కలిగి వుండి, 28 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మంగళవారం రోజు ఉదయం 10 :30 గంటల లోపు రెస్యూమే, ఆకాడమిక్ సర్టిఫికెట్స్ తో కళాశాలలో హాజరై సదవకాశాన్ని విని యోగించుకోగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల టియస్ కెసి విభాగంలో లేదా 94403 56276, 91823 04067 నెంబరు ల లో సంప్ర దించగలరని తెలిపారు.

# లోక్ అదాలత్‌లో 3758 కేసుల పరిష్కారం

## కరీంనగర్ సీపీ గౌస్ ఆలం



**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)**
ఈ నెల 28 శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కేసులను వేగవంతంగా పరిష్కరించ డంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం, ఇతర సంబంధిత శాఖలు సమన్వ యంతో విశేష ఫలితాలు సాధించబ డి, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహించబడిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఒక ప్ర కటనలో తెలిపారు.ఈ సందర్భంగా మొత్తం 3758 కేసులు విజయవంతం గా పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు. మోటార్ వెహికల్ యాక్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2791, ఈ పెట్టీ కేసులు 511, ఐపిసి/బిఎన్ఎస్ కేసులు 427, ఎస్ఎల్ఎల్ కేసులు 29 పరిష్కరించిన ట్లు తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గించడంతో పాటు, ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందన్నారు. అదేవిధంగా, ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని, భవిష్యత్తులో ని ర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. కమీషనరే ట్లోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని కమిషనర్ పేర్కొన్నారు.

### వయోజన నిరక్షరాస్య మహిళలకు..
# అమ్మకు అక్షరమాల పరీక్షలు

**డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహణ**
**హాజరైన 12వేలకు పైగా మంది మహిళలు**



**రాజన్న సిరిసిల్ల, వుదయం ప్రతినిధి :**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ని వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద పరీక్షలు నిర్వహించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలకు అనుగుణంగా డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని 23,375 మంది వయోజన నిరక్షరాస్య మహిళలకు జిల్లాలోని అన్ని మండలా ల్లోని గ్రామపంచాయతిల్లో అమ్మకు అక్ష రమాల కార్యక్రమం కింద మూడు నెలల పాటు పుస్తకాలు అందజేసి, పాఠాలు బోధించారు. బోధన పూర్తి కాగా, జిల్లాలో ని అన్ని గ్రామపంచాయతీల్లో ఆదివారం వయోజన నిరక్షరాస్య మహిళలకు ఐకేపీ అధికారులు, సిబ్బంది పరీక్షలు నిర్వహిం చారు. మొత్తం 12,856 మంది పరీక్షలు రాశారు. మహిళలు బోధన సద్వినియో గం చేసుకొని. పరీక్షలకు హాజరయ్యారు. ఐకేపీ అధికారులు పాల్గొన్నారు.

## వయోజన విద్యాశాఖ ద్వారా ఉల్లాస్



**జగిత్యాల(వుదయం ప్రతినిధి)**
అమ్మకు అక్షరమాల కార్యక్రమం లో భాగంగా నిరక్షరాసులైన మహి ళలను మహిళా సంఘాల ద్వారా గుర్తించి వారికి ఆదివారం జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘం సభ్యులకు వయోజన విద్యా శాఖ వారు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు నిర్వహించారు ఆదివారం నిర్వహించిన పరీక్షలలో జిల్లా వ్యాప్తంగా ఐదు మున్సిపాలిటీ లలో 900 మంది మహిళలు పరీక్ష లకు హాజరయ్యారు మహిళలు జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)**
తెలుగు వారి ఆత్మ గౌరవ ప్రతీకగా, పేదలకు భరోసాగా అన్న స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి ఆలోచనల్లోంచి పుట్టిందే తెలుగుదేశం పార్టీ.ఆనాటి నుండి నేటి వరకు పార్టీ దిగ్విజయంగా పేదల పక్షాన నిలబడు తూనే ఉంది, ఎప్పటికీ ఈ పరంపర కొనసాగిస్తూనే ఉంటుంది. ఈరోజు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పెద్దపల్లి కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు అక్కపాక తిరుపతి కొల్ల కిషన్ రావు పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళి NTR విగ్రహానికి పూలమాలలంకరణ చేసి జెండావిష్కరణ గావించారు. తెలు గువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నిన దించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ గారి స్ఫూర్తితో పేద ప్ర జలకు అండగా నిలిచింది టీడీపీ పార్టీ అని జిల్లా అక్కపాక తిరుపతి అన్నారు. టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గా లకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చింది. దేశానికి సంక్షేమా న్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ప్రపంచంలో తెలుగు వారిని నెం.1గా చేయడమే లక్ష్యంగా నేడు నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వం లో పార్టీ ముందుకు సా గుతుందన్నారు.1982 మార్చి 29న ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భం గా ఈ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి నిజ వర్గ ఇన్చార్జ్ కొల్ల కిషన్ రావు పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళి శ్రీనివాస్తి పాల్గొన్నారు.

### ఉల్లాస్ పథకంలో భాగంగా
# నిరక్షరాస్యులకు పరీక్షలు

**జన్నారం,మార్చ్ 29(వుదయం విలేఖరి)**
ఉల్లాస్ పథకంలో భాగంగా మండ లంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని నిరక్షరాస్యులైన వయోజన మహిళలకు ఆదివారం రోజున మండల కేంద్రంలోని జిల్లా బాలికల ఉన్నత పాఠ శాలలో పరీక్షలు నిర్వహించారు.పరీక్షా కేంద్రాన్ని జిలా వయోజన విద్యాధికారి ఏ.పురుషోత్తం సందర్శించారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, మంచిర్యాల జిల్లాను 100 శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిది ద్దాలని అన్నారు. నిరక్షరాస్యతను నిర్మూ లించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయ ని, దీనిలో బాగా 15 ఏళ్ల పైబడిన నిరక్ష రాస్యులను గుర్తించి వారిని అక్షరాసులు గా మార్చేందుకు చదవడం రాయడం నేర్పించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ ఏ. సత్యనారాయణమూర్తి, ఏపిఎం లలిత కుమారి, డిఆర్పి కందుల తిరుపతి, ఎం సుమన్ ,రవీందర్ పాల్గొన్నారు.



### ఘనంగా తెలుగుదేశం
# ఆవిర్భావ దినోత్సవం



**జన్నారం, (వుదయం విలేఖరి)**
జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఆ గ్రామంలో ఆదిలాబాద్ జిల్లా పార్లమెం టరీ కార్యదర్శి పులిశెట్టి శ్రీనివాస్ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు శుభాకాం క్షలు తెలియజేసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సంద ర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..పార్టీ ఎదుగుదలకు కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావును స్మ రించుకున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ము ఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నాడని అన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధి, యువత పాత్ర, మహిళల సాధికారత వంటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొ న్నారు. కమిటీ అధ్యక్షులు పులిశెట్టి శైలజ,సీనియర్ నాయకులు గాజుల బుచిమల్లు,లక్కయ్య, మామిడి నర్స య్య , ఒజోజుల మొగిలి, ముంజంపెల్లి లచ్చన్న, పోషమల్లు, గొల్లపల్లి ప్రసాద్, గంధం పద్మారావు, భాగ్యరావు, సొగల శైలు, పెద్దన్న, సారం రాఘవులు, రవి, పులిశెట్టి అనంతవ్వ పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలు స్వాధీనం



**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా , సిర్పూర్ (యూ) సబ్ ఇన్స్పెక్టర్ డి. రామ కృష్ణ ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచా రంపై చర్యలు చేపట్టారు. సమాచారం ప్రకారం మారుగూడ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమిలో కోవా అర్జున్ అనే వ్యక్తి అక్రమంగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు తెలిసి, సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించి, చట్టపరమైన విధానాలను అనుసరించి రెవెన్యూ మరియు వ్యవ సాయ శాఖ అధికారులను పంచులుగా తీసుకొని దాడి చేశారు.పోలీస్ బృందం సంఘటన స్థలానికి చేరుకోగా అను మానాస్పదంగా ప్రవర్తించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, అతను కోవా అర్జున్ (వయస్సు 37 సంవత్సరాలు), నివాసం మారుగూడ గ్రామం అని తెలిపాడు. విచారణలో అతను తన వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలను సాగు చేసినట్లు ఒప్పుకున్నాడు.తదుపరి, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో భూమిని పరిశీలించగా మొత్తం 08 గంజాయి మొక్కలు (సుమారు 2 నుండి 3 అడుగుల ఎత్తు) గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి మొక్కల విలువ సుమారు రూ. 80,000/ గా అంచనా వేశారు. ఈ మొక్కలను పంచుల సమక్షంలో సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. ఆ వ్యక్తి ని అదుపులోకి తీసుకొని, అతనిపై ఎన్డిపిఎ స్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు, తదుపరి విచారణ కొనసాగుతోంది.

### తల్లిదండ్రులను..
# నిర్లక్ష్యం చేస్తే జీతంలో కోత



**ఆదిలాబాద్: వుదయం ప్రతినిధి,**
వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్ర భుత్వ ఉద్యోగుల జీతాల్లో కోత విధించే బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తాం దని, చదువుకుని మంచి ఉద్యోగాల్లో ఉన్నవారే తల్లిదండ్రులను పట్టించుకోక పోవడం సమాజానికి ఆందోళనకర పరి స్థితి అని బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ పేర్కొన్నారు.అసెం బ్లీలో జరిగిన చర్చలో ఎమ్మెల్యే మాట్లా డుతూ గతంలో వృద్ధాశ్రమాలు చాలా అరుదుగా ఉండేవని, ప్రస్తుతం వాటి సంఖ్య పెరుగుతుండటం కుటుంబ వ్యవస్థ బలహీనపడుతున్న సంకేతమని అన్నారు. ఒకప్పుడు అనాథలు మాత్రమే వృద్ధాశ్రమాల్లో ఉండేవారని, ఇప్పుడు కుటుంబాలు ఉన్న వృద్ధులనే అక్కడికి పంపించడం బాధాకరమని వ్యాఖ్యానిం చారు.వృద్ధులను హింసించే లేదా నిర్ల క్ష్యం చేసే ఉద్యోగుల జీతాల్లో కనీసం 15 శాతం కోత విధించేలా కఠిన చట్టం తీ సుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత ను గుర్తించేలా చట్టం ఉండాలని అభిప్రా యపడ్డారు. వృద్ధులను ఆదరించే వారికి వారి ఆస్తుల్లో భాగస్వామ్యం కల్పించే అంశంపై కూడా ప్రభుత్వం ఆలోచిం చాలని కోరారు.

## మల్లేశం యాదవ్ ను సన్మానించిన యాదవ సంఘం నాయకులు

**పెద్దపల్లి మార్చి 29 (వుదయం ప్రతినిధి)**
పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన యాదవ్ ముద్దుబిడ్డ మేకల మల్లేశం యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సన్మానించిన యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్, పాల్గొన్న పెద్దకాల్వల సర్పంచ్ కనకమ్మ పోల్ రాజు, జాగృతి నాయకులు సలేంద్ర కొమురయ్య బీజేపీ మండల అధ్యక్షులు పర్స సమ్మయ్య కలువల రాజేశం పాల్గొన్నారు



## మియత్-ఎ-హఫ్ఫాజ్ ఈద్ మిలాప్




**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)**
నగరంలో ని ముకర్రంపురాలోని కరీంనగర్ ఫంక్షన్ హాల్‌లో జమి యత్‌ఎహఫ్ఫాజ్ అధ్యక్షుడు ఖాజీ అహ్మద్ మంక్బత్ షా ఖాన్ అధ్య క్షతన ఒక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ఫాదర్ క్రిస్టోఫర్ యం ఆర్ ఓ ఈ నరేంద్ర పాల్గొన్నారు. ఈ ఈద్ మిలాప్ కార్యక్రమంలో నగర ప్రము ఖులతో పాటు దేశంలోని ముస్లిమే తర సోదర సోదరీమణులు కూడా పాల్గొన్నారు. దేశ సోదర సోదరీమ ణులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జమియత్‌ఎహఫ్ఫా జ్ చేపట్టిన సామాజిక సంక్షేమ సేవలను ప్రశంసించారు. ఈ సంద ర్భంగా న్యాయవాదులు, వైద్యులు, ఇంజనీర్లు, మత పెద్దలు పాల్గొన్నా రు. జమియత్‌ఎహఫ్ఫాజ్ అతిథుల కు విందు భోజనం మరియు షేర్‌ఏ ఖోర్మాను అందించింది. జమియత్ హఫాజ్ అధికారులు హఫీజ్ జియా వుల్లాఖాన్, హఫీజ్ రిజ్వాన్ ఫలాహి, హఫీజ్ సాదిఖ్ అలీ అహ్మద్, హఫీజ్ ముదస్సర్ ఉర్ రెహమాన్, హఫీజ్ ఫరీదుద్దీన్, వసీమ్ మహ్మద్, హఫీజ్ వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల విద్యాభివృద్ధికి 'ఉల్లాస్' అక్షరాభ్యాసం



**నాగిరెడ్డిపేట్,వుదయం**
కేంద్ర ప్రభుత్వం వయోజన విద్యాశాఖ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సమన్వయంతో అమ్మకు అక్షరాభ్యా సం ఉల్లాస కార్యక్రమాన్ని అమలు చేసిందని మండల ఇంచార్జ్ ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మండల ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ... అమ్మకు అక్షరమాల పేరుతో మహిళల ను అక్షరాస్యులుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఉల్లాస్లో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళ నిరక్షరాశులకు గుర్తించారు.అక్షర వికాసం పుస్తకల సహాయంతో తెలుగు చదవడం అంకెలు గుర్తించడం సాధన చేయించారు.కామారెడ్డి జిల్లాలో 526 సెంటర్లు 16,331 మంది మహిళలకు పరీక్ష నిర్వహించారు.అదే విధంగా నాగిరెడ్డిపేట్ మండలంలో 1867 నిరక్షరాశులను గుర్తించడం జరిగిం దని మండల ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు.మొదటి విడతగా 26 సెంటర్లు 500 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా నుండి డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ డిపిఎం నూకల శ్రీని వాస్,మండల ఇన్చార్జ్ ఏపిఎం రామ్ నారాయణ, అచ్చయపల్లి సర్పంచ్ సాయిలు,ధర్మారెడ్డి సర్పంచ్ గులపల్లి లక్ష్మీనారాయణ, అక్కంపల్లి సర్పంచ్ వెంకా గౌడ్,ఉపసర్పంచులు గౌడ్,సీసీ లు,వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

### నవోదయలో సీటు సాధించిన
# విద్యార్థికి ఘన సన్మానం

**నాగిరెడ్డిపేట్,వుదయం**

మండలంలోని మెల్లకుంట తాండ గ్రామానికి చెందిన కోర్ర నిఖిల్ జవహర్ నవోదయ విద్యాలయం 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించాడు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి తిరుపతి లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి లక్ష్యాలను సా ధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి మండలానికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వజ్ర నాయక్,కొర్ర వాసేందర్ గోవింద నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం

**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)**
హాజరైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమి షనర్, ఇరిగేషన్ ,టూరిజం ఉన్నతాధి కారులు.మానేరు రివర్ ఫ్రంట్ పనుల పురోగతి, పెండింగ్ నిధులు మరియు ప్రాజెక్టు పూర్తికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చ.ప్రాజెక్టును వేగవంతం చేయాలని అధికారులకు మంత్రుల ఆదేశం. జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో క్షేత్రస్థాయి నివేదికలపై ఆరా.త్వరలో మానేరు రివర్స్ ఫ్రంట్ పై మంత్రుల



క్షేత్ర స్థాయిలో పర్యటన భూ సేకరణ, అంచనా వ్యయం, సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికా రులులను ఆదేశించారు.

## ఆత్మ కమిటీ ఉపాధ్యక్షులు పదవి ఉన్నదా?

**నాగిరెడ్డిపేట్,వుదయం**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల నూతనంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆత్మ కమిటీలను ఏర్పాటు చేసి అధ్య క్షులను డైరెక్టర్లను నియమించడం జరిగింది.దాంట్లో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఆత్మ కమిటీ అధ్యక్షులు గా లింగంపేట్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథను నియమించడం జరిగింది. నాగిరెడ్డిపేట్ మండలం నుండి రా ఘవపల్లి, తాండూర్,నాగిరెడ్డిపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రిస్టఫర్, లక్ష్మణ్ రాగూర్, దివిటి కిష్టయ్యలను డైరెక్టర్గా నియ మించడం జరిగింది.ఆత్మ కమిటీలో అధ్యక్షులు,డైరెక్టర్లు మాత్రమే ఉంటారని ఎల్లారెడ్డి ఏడిఏ సుధమాధురి తెలిపారు. కానీ తాండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య ఆత్మ కమిటీ ఉపాధ్యక్షులుగా తానే పదవిని సృష్టించుకుని సోషల్ మీడియాలో ప్రచురితం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ తన పెత్తనని కొనసాగిస్తున్నారని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు లోలోపల చర్చిం చుకుంటున్నారు.ఆత్మ కమిటీ ఉపా ధ్యక్షులుగా అధికారికంగా లేకున్నా కానీ దివిటి కృష్ణయ్య అనే వ్యక్తి తానే ఆత్మ కమిటీ ఉపాధ్యక్షులుగా ఏర్పాటు చేసుకొని ఇష్టానుసారంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దివిటీ కిష్టయ్య ఉన్న విషయం కూడా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కూడా సమాచారం లేదని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. కృష్ణ య్య ఉపాధ్యక్షుల పదవి లేకున్నా అలా ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలియడం లేదని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మనోభావాలు దెబ్బతీయడానికా ?లేక ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తేవడానికి చేస్తున్నారో అర్థం కావడం లేదని మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు.ఆత్మ కమిటీ ఉపాధ్యక్షులు గా ఉండాలంటే రెండు మూడు ఎకరాల పొలం అయినా ఉండాలని మరికొంద రు అంటున్నారు. ఎమ్మెల్యే స్పందించి దివిటీ కిష్టయ్య వ్యవహరిస్తున్న తీరును కట్టడి చేయాలని కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# గుర్తుతెలియని మృతదేహం, వివరాలు తెలిస్తే సమాచారం అందించండి: ఈస్గాం ఎస్సై చంద్రశేఖర్

**ఆసిఫాబాద్ మార్చి 29 (వుదయం ప్రతినిధి)**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని మోసం గ్రామ శివారులో బండల ఒర్రె వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఈస్గాం ఎస్ఐ చంద్ర శేఖర్ తెలిపారు. సుమారు రెండు రోజుల క్రితం మరణించి ఉండవచ్చని,మృతుడు సుమారు 50 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిగా కనిపిస్తు న్నాడన్నారు. అతను ఎరుపు రంగు టీషర్ట్, ఆష్ కలర్ షార్ట్ ధరించి, మెడలో నలుపు రంగు దారం, కుడి చేతికి కడియం, అలాగే ఎరుపు మరియు పసుపు రంగుల దారాలు ధరించి ఉన్నట్లు గుర్తిం చారు.ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం అందించవల సిందిగా కోరుతున్నారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:ఎస్ఐ, ఈస్గామ్: 8712670538 సీఐ, కాగజ్‌నగర్ రూరల్: 8712670508 డీఎస్పీ, కాగజ్‌నగర్: 8712670504 ఈ విషయంపై సమాచారం అందించిన వారికి గోప్యత కాపాడ బడుతుందని పోలీసులు తెలిపారు.





# తాళం చెవితో వచ్చే మెటల్ ట్యాగ్ ఉపయోగమేంటో తెలుసా?

**వుదయం డెస్క్:** తాళం చెవులు పోగొట్టుకోవడం, కనిపించకుండా పోవడం సర్వసాధారణం. అందుకే రెండేసి తాళం చెవులు ఇస్తుంటారు. ఇలా పోగొట్టుకున్న సందర్భంలో మెటల్ ట్యాగ్‌పై ఉన్న కీ కోడ్ మీకు ఉపయోగపడుతుంది. ఈ కోడ్ ద్వారా కొత్త తాళం పొందొచ్చు. కోడ్‌ను అధీకృత సర్వీస్ సెంటర్లలో ఇస్తే ఒరిజినల్ కీ ఇస్తారు. అదే కోడ్ లేకపోతే లాక్ సెట్ మొత్తం మార్చాల్సి వస్తుంది. పైగా ఇది ఖరీదైన వ్యవహారం కూడా. ప్రస్తుతం ఆధునిక స్మార్ట్ కీలు వస్తున్నాయి. వాటి లోపల ఉండే ఎమర్జెన్సీ ఫిజికల్ కీని తయారు చేయడానికీ ఈ కోడ్ కీలకం. మెటల్ ట్యాగ్ కీ కోడ్ ఎంత ఉపయోగకరమో, అంత ప్రమాదకరం కూడా. కోడ్ తప్పుడు వ్యక్తుల చేతికి చిక్కితే, సులభంగా డూప్లికేట్ తాళాన్ని తయారుచేసే ప్రమాదం లేకపోలేదు.




# పెట్టుబడుల్లో మహిళా శక్తి

## 129 శాతం పెరిగి డీమ్యాట్ ఖాతాలు



**వుదయం డెస్క్ :** భారతీయ స్టాక్ మార్కెట్లలో మహిళా పెట్టుబడిదారుల సంఖ్య పెరుగుతోంది. కేవలం పొదుపు వరకే పరిమితం కాకుండా, సంపద సృష్టిలోనూ తాము సాటిగా నిలుస్తామని నిరూపిస్తున్నారు. 2021 నుంచి మహిళల డీమ్యాట్ ఖాతాల సంఖ్య ఏకంగా 129 శాతం వృద్ధి చెందిందని యాక్సిస్ డైరెక్ట్ తన తాజా నివేదికలో వెల్లడించింది. మహిళా మదుపరుల పెట్టుబడి సరళిని గమనిస్తే.. వారు స్వల్పకాలిక లాభాల కంటే దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. మహిళల మొత్తం పెట్టుబడుల్లో అత్యధికంగా 49 శాతం వాటా మ్యూచువల్ ఫండ్‌లదే. క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ద్వారా 33% మంది పెట్టుబడులు పెడుతున్నారు. ముఖ్యంగా 2645 ఏళ్ల మధ్య వయసున్న వారు సిప్ వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. 25 ఏళ్లలోపు యువతులు, 45 ఏళ్ల పైబడిన వారు మాత్రం మ్యూచువల్ ఫండ్లలో ఏకమొత్తం పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నేరుగా ఈక్విటీలు, కమొడిటీలు, డెరివేటివ్స్‌లాంటి అధిక నష్టభయం



ఉన్న విభాగాల్లో మహిళల భాగస్వామ్యం చాలా తక్కువగా ఉంది. ఇది వారి సురక్షిత, వైవిధ్యమైన పెట్టుబడి ఆలోచనను సూచిస్తోంది.

**డిజిటల్ బాటలో..:**
సాంకేతిక వినియోగంలోనూ మహిళలు వెనుకాడటం లేదు. స్టాక్ మార్కెట్‌లో పెట్టే ఈక్విటీ ఆర్డర్లలో 64 శాతం ఆన్‌లైన్ వేదికల ద్వారానే జరుగుతున్నాయి.'భారత పెట్టుబడి రంగంలో ఇదో గొప్ప మార్పు. మహిళలు కేవలం మార్కెట్లోకి అడుగుపెట్టడమే కాదు.. క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి సంస్కృతిని అలవాటు చేసుకుంటున్నారు' అని యాక్సిస్ డైరెక్ట్ నివేదిక తెలిపింది. మహిళల భాగస్వామ్యం ఇలాగే కొనసాగితే, భారతీయ పెట్టుబడి వ్యవస్థలో వారు కీలకపాత్ర పోషిస్తారని అంచనా వేసింది.

# ఏప్రిల్ 1 నుంచి 15 మార్పులు!

**వుదయం డెస్క్:**




మరికొన్ని రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం (202627) ప్రారంభం కాబోతోంది. దీంతో ఏప్రిల్ 1 నుంచి అనేక ఆర్థిక పరమైన మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ఏటా కొత్త ఆర్థిక సంవత్సరంలో ఈ మార్పులు సహజమే అయినప్పటికీ.. కొత్త ఆదాయపు పన్ను చట్టం, లేబర్ కోడ్స్, బడ్జెట్ ప్రతిపాదనలు, రైల్వే టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనల్లో సవరణల కారణంగా ఈ సారి పెద్ద సంఖ్యలో మార్పులు ఉండబోతున్నాయి. కాబట్టి ఉద్యోగులు, సాధారణ పౌరులు, ట్రేడర్లు, రైలు ప్రయాణికులు ఈ మార్పుల గురించి తెలుసుకోవాల్సిందే..

**ఇన్‌కం ట్యాక్స్ యాక్ట్, 2025:**
ఆదాయపు పన్ను చట్టం, 1961 స్థానే కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ఏప్రిల్ 1 నుంచి కొత్త చట్టం అమల్లోకి రానుంది. సరళమైన భాషలో ఈ చట్టాన్ని రూపొందించారు. పన్నులు, పన్ను శ్లాబులు యథాతథంగా కొనసాగుతాయి.

**ట్యాక్స్ ఇయర్:**
గతంలో ఫైనాన్షియల్ ఇయర్ (ఎఫ్ వై), అసెస్‌మెంట్ ఇయర్‌గా (ఎవై) వ్యవహరించేవారు. దీంతో పన్ను చెల్లింపుదారులు గందరగోళానికి గురయ్యేవారు. ఇకపై ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు ఉండే కాలాన్ని ట్యాక్స్ ఇయర్‌గా వ్యవహరించనున్నారు.

**హెచ్ఆర్ఏ 50 శాతం:**
ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) కింద తమ మూల వేతనంలో 50% పన్ను మినహాయింపు పొందే నగరాల జాబితాను కేంద్రం ప్రస్తుత 4 నుంచి 8కి పెంచింది. ఇప్పటి వరకు దిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై నగరాలకే పరిమితమైన ఈ ప్రయోజనాన్ని.. కొత్త నిబంధనల ద్వారా హైదరాబాద్, పుణె, అహ్మదాబాద్, బెంగళూరు నగరాలకూ విస్తరించింది.

**హెచ్ఆర్ఏ పొందాలంటే ఇవి తప్పనిసరి:**
హెచ్ఆర్ఏ కింద మినహాయింపులు పొందాలంటే అద్దెదారు, ఇంటి యజమాని మధ్య ఉన్న అద్దె ఒప్పందం/ సంబంధ వివరాలు వెల్లడించడం తప్పనిసరి. పాన్ వివరాలు కూడా ఇవ్వాలి. ఇది కూడా పాత పన్ను విధానం ఎంపిక చేసుకున్నవారికే!

**టేక్ హోమ్ తగ్గనుందా?:**
కొత్త లేబర్ కోడ్ నిబంధనల ప్రకారం ఒక ఉద్యోగి బేసిక్ శాలరీ మొత్తం జీతంలో (సిటిసి) కనీసం 50% ఉండాలి. ప్రస్తుతం చాలా కంపెనీల్లో బేసిక్ పే 3040% మాత్రమే ఉంటోంది. ఇది 50 శాతానికి పెరగడం వల్ల, దానిపై ఆధారపడి లెక్కించే పీఎఫ్, గ్రాట్యుటీ కంట్రిబ్యూషన్లు పెరుగుతాయి. ఈ మార్పు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

**ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్‌పై ఎస్‌టీటీ పెంపు:**
ఫ్యూచర్స్‌పై సెక్యూరిటీస్ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) 0.02 శాతం నుంచి 0.05 శాతానికి; ఆప్షన్స్ ప్రీమియం, ఆప్షన్స్‌పై ఎస్‌టీటీ 0.01 శాతం నుంచి వరుసగా 0.15శాతం, 0.125 శాతానికి పెంచుతూ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 1 నుంచి ఎఫ్అండ్ఓ ట్రేడర్లపై ఈ ప్రభావం పడనుంది.

**పాన్‌కు దరఖాస్తు నిబంధనలు:**
ఇంతకుముందు పాన్ కార్డు పొందదాలంటే ఆధార్ సమర్పిస్తే సరిపోయేది. ఇకపై ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్, బర్త్ సర్టిఫికెట్ వంటి అదనపు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

**రూ.10 లక్షలు దాటితే:**
- ఒక ఆర్థిక సంవత్సరంలో ఖాతాలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు ఒకేసారి లేదా విడతల వారీగా జమ చేసినా, ఉపసంహరించుకున్నా పాన్ వివరాలు ఇకపై ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఒక రోజులో రూ.50 వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు.
- ఇళ్లు, స్థలాల కొనుగోలు, అమ్మకం, బహుమతి లేదా ఉమ్మడి డెవలప్‌మెంట్ ఒప్పందాల విషయంలో లావాదేవీ విలువ రూ.20లక్షలు దాటితే ఇకపై పాన్ తప్పనిసరి. ప్రస్తుతం ఈ పరిమితి రూ.10 లక్షలుగా ఉంది.
- ద్విచక్ర వాహనం సహా ఏ మోటారు వాహనమైనా, దాని ధర రూ.5 లక్షలు మించితే కొనుగోలుదారుడు పాన్ సమర్పించాల్సి ఉంటుంది. పాత చట్టంలో ద్విచక్ర వాహనాలకు ఈ నిబంధన లేదు. హోటళ్లు లేదా రెస్టారెంట్ల బిల్లులు, కన్వెన్షన్ సెంటర్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు చేసే చెల్లింపులు రూ.లక్ష దాటితే ఇకపై పాన్ సమర్పించాలి. ప్రస్తుతం హోటల్, రెస్టారెంట్ బిల్లు రూ.50 వేలు దాటితేనే పాన్ ఇవ్వాల్సి వస్తోంది.
- ప్రస్తుతం బీమా పాలసీ కొనుగోలు సమయంలో వార్షిక ప్రీమియం రూ. 50వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు. ఇకపై ప్రతి పాలసీకి పాన్ సమర్పించడం తప్పనిసరి.

**రైలు టికెట్ క్యాన్సిలేషన్ రూల్స్:**
రైల్వే టికెట్‌కు సంబంధించిన క్యాన్సిలేషన్ నిబంధనలు మారాయి. రైలు ప్రయాణానికి 8 గంటల లోపల టికెట్‌ను రద్దు చేస్తే ఎలాంటి రిఫండ్ రాదు. ఇంతకుముందు 4 గంటలుగా ఉండేది. అలాగే, రైలు బయల్దేరడానికి 24 గంటల ముందు నుంచి ఎనిమిది గంటల మధ్య ఎప్పుడైనా టికెట్టును రద్దు చేసుకుంటే 50%, 7224 గంటల మధ్య టికెట్లు రద్దు చేసుకుంటే 25% మొత్తాన్ని మినహాయించుకుంటారు. రైలు బయల్దేరడానికి కనీసం 72 గంటల సమయం ఉండగా టికెట్లను ఎప్పుడు రద్దు చేసుకున్నా క్యాన్సిలేషన్ రుసుములు మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని వాపసు చేస్తారు.
- పంజాబ్ నేషనల్ బ్యాంకు రోజువారీ ఏటీఎం నగదు విత్‌డ్రా పరిమితులను సవరించింది. ఎంపిక చేసిన డెబిట్ కార్డులపై నగదు విత్‌డ్రా పరిమితిని 50 శాతం మేర తగ్గించింది.
- మార్చి నెలలో ఇంట్లో వాడే వంటగ్యాస్ సిలిండర్ రూ.60, వాణిజ్య సిలిండర్ రూ.114.5 చొప్పున పెంచింది. ఏప్రిల్ 1న కూడా ఎల్‌పీజీ సిలిండర్ ధరలను కేంద్రం మరోసారి సవరించే అవకాశం ఉంది. దీంతో పాటు విమాన ఇంధన ధరలనూ సమీక్షించనున్నారు.

# ఈ-చెక్స్ వస్తున్నాయ్..

## ఆర్‌బీఐ కీలక ప్రకటన!

**వుదయం డెస్క్:**



చెల్లింపు వ్యవస్థను మరింత కొత్తగా మార్చే ప్రక్రియలో భాగంగా.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగా ఈచెక్స్ (ఎలక్ట్రానిక్ చెక్స్) ప్రవేశపెట్టాలని ప్రతిపాదించింది. ఈ చర్యకు కారణం భద్రతను పెంచడం.. వ్యాపార, వినియోగదారుల అవసరాలను తీర్చడం. ఆర్‌బీఐ తన పేమెంట్స్ విజన్ 2028 నివేదికలో.. చెక్స్ డిజైన్, భద్రతా లక్షణాలను సమగ్రంగా పరిశీలించనున్నట్లు తెలిపింది. దీని ద్వారా సౌకర్యం, ఒక్కసారిగా అమలులో ఉండే విధానం, మోసాల నివారణ, కొత్త చెల్లింపు విధానాలతో సర్దుబాటు సాధ్యమవుతుందని వెల్లడించింది.

**ఈచెక్ అంటే? :** ఈచెక్ అనేది కాగితపు చెక్కుకు డిజిటల్ రూపం. అంటే దీనిని కాగితంపై కాకుండా ఆన్‌లైన్‌లో పంపుతారు. చెల్లింపుదారుడు వివరాలను నింపి, డిజిటల్ పద్ధతిని ఉపయోగించి సురక్షితంగా సంతకం చేసి, దానిని చెల్లింపు గ్రహీతకు లేదా బ్యాంకుకు పంపుతారు. బ్యాంక్ దీన్ని సాధారణ చెక్‌లా పరిశీలించి ప్రాసెస్ చేస్తుంది. ఇది వేగంగా, సురక్షితంగా, పేపర్‌లెస్‌గా, ట్రాక్ చేయడానికి సులభంగా ఉంటుంది.

# భారత్‌లో దోహా బ్యాంక్ పూర్తిగా క్లోజ్!

**వుదయం డెస్క్:**




భారతదేశంలో పదేళ్లకు పైగా తన కార్యకలాపాలను సాగించిన దోహా బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే.. కతార్‌లోని దోహా బ్యాంక్ తన భారత్‌లోని రెండు శాఖలను మూసివేయాలని నిర్ణయించింది. కాగా ఇకపై కేవలం ఒక ప్రతినిధి కార్యాలయాన్ని మాత్రమే కొనసాగించనుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఒక ప్రకటన ద్వారా వెల్లడించింది.
దోహా బ్యాంక్ భారతదేశంలో తన కార్యకలాపాలను జూన్ 2014 లో ప్రారంభించింది. మొదటి శాఖ ముంబైలో, తరువాత కొచ్చిలో రెండవ శాఖ ప్రారంభించింది. ఆ తరువాత 2016లో ఈ బ్యాంక్ భారతీయ మార్కెట్‌లో వృద్ధి చెందుతున్న ఆర్థిక పరిస్థితులను ఉపయోగించుకుని, గల్ఫ్ దేశం, భారతదేశం మధ్య రిమిటెన్స్ (ప్యారమిటెన్స్) అవకాశాలను లబ్ధిపరచడానికి ఇండియాలో సబ్సిడియరీ స్థాపించేందుకు అనుమతి కోసం ప్రయత్నిస్తుందని వార్తలు వచ్చాయి.
ఇప్పుడు దోహా బ్యాంక్ వ్యూహం మార్పుతో.. భారతదేశంలో ప్రత్యక్ష కార్యకలాపాలను తగ్గిస్తూ, ప్రతినిధి కార్యాలయం ద్వారా మాత్రమే తన ఉనికిని కొనసాగించనున్నది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. డబ్బులు జమ చేసుకోవడం విత్‌డ్రా చేయడం వంటివి ఇకపై ఉండదు. అయితే ఇది ఖతార్‌లోని ప్రధాన బ్యాంకుకు, భారతీయ కస్టమర్లకు మధ్య ఒక వారధిలా మాత్రమే పనిచేస్తుంది. అంటే వ్యాపార అవకాశాలను వెతకడం, దీనికి సంబంధించిన సమాచారాన్ని పంచుకోవడం వంటి పనులకు మాత్రమే ఇది పరిమితమై ఉంటుందన్నమాట.




# ధోని ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్



ఐపీఎల్2026 సీజన్ ఆరంభానికి ముందే ఎంఎస్ ధోని రూపంలో చెన్నై సూపర్ కింగ్స్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పిక్క కండరాల గాయంతో ధోని.. తొలి రెండు వారాల్లో జరిగే మ్యాచ్‌లకు దూరం కానున్నాడని సీఎస్‌కే మేనేజ్‌మెంట్ ఇప్పటికే స్పష్టం చేసింది. అతడికి రెండు వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు అంచనా వేశారు. కానీ ఇప్పుడు ఎంఎస్ కోలుకోవడానికి నాలుగు నుంచి వారాల సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. దీంతో అయితే మిస్టర్ కూల్ ఇప్పుడు ఏప్రిల్ చివరి వారం వరకు అందుబాటులో ఉండకపోవచ్చు అని పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. అంటే ధోని దాదాపు 6 మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చు. ధోని తిరిగి మళ్లీ ఏప్రిల్ 23న వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడే అవకాశముంది. ధోని స్థానంలో సంజూ శాంసన్ వికెట్ కీపర్‌గా వ్యవహరించనున్నాడు. ధోనికే ఇదే ఆఖరి ఐపీఎల్ సీజన్ అయ్యే అవకాశముంది.

# ప్రధాని మోదీ నోట సాధారణ క్రికెటర్ మాట





భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ నోట ఓ సాధారణ క్రికెటర్ మాట వినిపించింది. ఇవాళ (మార్చి 29) జరిగిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో మోదీ ఆ క్రికెటర్ పేరును ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆ క్రికెటర్ పేరు ఆకిబ్ నబీ. జమ్మూ అండ్ కశ్మీర్‌కు చెందిన ఈ 29 ఏళ్ల కుడి చేతి వాటం మీడియం ఫాస్ట్ బౌలర్, ఇటీవల తన జట్టు తొలి రంజీ ట్రోఫీ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు.
సీజన్ మొత్తంలో 60 వికెట్లు తీసి, తన జట్టు 70 ఏళ్ల కలను సాకారం చేశాడు. ఈ కారణంగానే మోదీ నబీ పేరును మన్ కీ బాత్‌లో ప్రస్తావించారు. నబీ కారణంగా జమ్మూ అండ్ కశ్మీర్ సాధించిన విజయం అక్కడి యువతలో క్రీడలపై ఉత్సాహం పెంచిందని అన్నారు. నబీ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరెందరో ఆ ప్రాంతం నుంచి క్రీడల్లోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓ సాధారణ క్రికెటర్ మాట ప్రధాని నోట రావడంతో అతని పేరు సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతుంది.
దేశవాళీ క్రికెట్‌లో ఇప్పటికే పేరు గడించిన నబీ, త్వరలో ఐపీఎల్ అరంగేట్రం చేసే అవకాశం కూడా ఉంది. ఈ సీజన్ (2026) వేలంలో నబీని ఢిల్లీ క్యాపిటల్స్ రూ.8.40 కోట్ల భారీ మొత్తానికి కైవసం చేసుకుంది. రూ.30 లక్షల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన నబీ కోసం రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి ఫ్రాంచైజీలు పోటీపడినా, చివరికి అతన్ని ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. ఈ డీల్‌తో నబీ జీవితమే మారిపోనుంది. ఐపీఎల్‌లో అతను సత్తా చాటగలిగితే, టీమిండియా అవకాశాలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది.
ఇదిలా ఉంటే, ఢిల్లీ క్యాపిటల్స్‌కు సంబంధించి మిచెల్ స్టార్క్ అందుబాటులో లేకపోవడంతో అతని స్థానం ఖాళీగా ఉంది. పవర్‌ప్లేలో బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగల నబీ ఆ లోటును భర్తీ చేసే అవకాశం ఉంది. ఢిల్లీ పేసర్లు లుంగి ఎంగిడి, దుష్మంత చమీరా మధ్య ఓవర్లలో బౌలింగ్ చేయడం ఇష్టపడతారు కాబట్టి, నబీ పవర్‌ప్లేలో కీలకంగా మారవచ్చు. ఢిల్లీ ఏప్రిల్ 1న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌తో ఐపీఎల్ 2026 ప్రయాణం మొదలుపెడుతుంది.

# సీఎస్‌కేకు మరో భారీ షాక్..

# విధ్వంసకర వీరుడికి గాయం

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తమ తొలి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. సోమవారం గౌహతి వేదికగా రాజస్తాన్ రాయల్స్ తో సీఎస్‌కే తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు సీఎస్‌కేకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ గాయం కారణంగా సీఎస్‌కే ఆడే తొలి మూడు మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. రెవ్‌స్పోర్ట్స్ నివేదిక ప్రకారం.. బ్రెవిస్ పక్కటెముకల కండరాల నొప్పి తో బాధపడుతున్నాడు. అతడు కోలుకోవడానికి దాదాపు రెండు వారాల సమయం పట్టనున్నట్లు సమాచారం. ఐపీఎల్2025 సీజన్ మధ్యలో సీఎస్‌కేతో బ్రెవిస్ చేరాడు. గత సీజన్‌లో బ్రెవిస్ దుమ్ములేపాడు. కేవలం 6 మ్యాచ్‌ల్లోనే 225 పరుగులు చేసి సత్తాచాటాడు. ఆ తర్వాత సౌతాఫ్రికా లీగ్ 202526లో కూడా అతడు తన పవర్ చూపించాడు. ప్రిటోరియా తరఫున 12 మ్యాచ్‌ల్లో 370 పరుగులు చేశాడు. అటువంటి విధ్వంసకర ప్లేయర్ గాయం బారిన పడడం సీఎస్‌కేకు గట్టి ఎదురు దెబ్బ అనే చెప్పాలి. మరోవైపు ఎంఎస్ ధోని కూడా కండరాల గాయంతో సతమతవుతున్నాడు. అతడు దాదాపు సీఎస్‌కే ఆడే ఆరు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఇప్పుడు ఈ జాబితాలో బ్రెవిస్ కూడా చేరాడు. అంతకంటే ముందు ఆసీస్ స్పీడ్ స్టార్ నాథన్ ఎల్లిస్ ఏకంగా సీజన్ మొత్తానికే దూరమయ్యాడు.



# చరిత్ర సృష్టించిన సునీల్ నరైన్



ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో ఇవాళ (మార్చి 29) జరుగుతున్న మ్యాచ్‌లో కేకేఆర్ ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్ తుది జట్టులో చోటు దక్కించుకోవడంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు (190) ఆడిన విదేశీ ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో తన దేశీయ (వెస్టిండీస్) సహచరుడు కీరన్ పోలార్డ్‌ను (189) అధిగమించాడు. ఈ విభాగంలో నరైన్, పోలార్డ్ తర్వాతి స్థానాల్లో ఏబీ డివిలియర్స్ (184), డేవిడ్ వార్నర్ (184), డ్వేన్ బ్రావో (161) ఉన్నారు. నరైన తన ఐపీఎల్ కెరీర్‌లో ఆడిన 190 మ్యాచ్‌లు కేకేఆర్ తరఫునే ఆడటం మరో విశేషం.
మ్యాచ్ విషయానికొస్తే.. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. అయితే టాస్ గెలిచిన ఆనందం వారికి ఎంతో సేపు మిగల్లేదు. హార్దిక్ ఆహ్వానం మేరకు బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్ పవర్ ప్లే ఆప్షన్‌ను సద్వినియోగం చేసుకుంటూ పేట్రేగిపోతుంది.
ఓపెనర్లు అజింక్య రహానే (10 బంతుల్లో 21; 3 సిక్సర్లు), ఫిన్ అలెన్ (14 బంతుల్లో 32; ఫోర్, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నారు. 4 ఓవర్ల తర్వాత కేకేఆర్ స్కోర్ 570గా ఉంది.

**తుది జట్లు..**
ముంబై ఇండియన్స్: రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), షెర్ఫానే రూథర్‌ఫోర్డ్, నమన్ ధీర్, శార్దూల్ ఠాకూర్, మయాంక్ మార్కండే, ఎయం ఘజన్‌ఫర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా
కేకేఆర్: ఫిన్ అలెన్, అజింక్యా రహానే(కెప్టెన్), కామెరూన్ గ్రీన్, అంగ్క్రిష్ రఘువంశీ (వికెట్ కీపర్), రింకు సింగ్, రమణదీప్ సింగ్, అనుకుల్ రాయ్, సునీల్ నరైన్, వరుణ్ [illegible]




# బాహుబలి రికార్డుకి ధురంధర్ బ్రేక్



ధురంధర్ 2 చిత్రం ఇప్పుడు ఇండియన్ బాక్సాఫీస్‌ని షేక్ చేస్తోంది. బాలీవుడ్,టాలీవుడ్ అని మాత్రమే కాదు ఎక్కడ చూసినా.. ఈ సినిమా గురించే మాట్లాడుతున్నారు. విడుదలై 10రోజులు గడుస్తున్నా..థియేటర్స్‌కి జనం పోటెత్తుతున్నారు. కలెక్షన్ల పరంగా ఈ చిత్రం రికార్డులను బద్దలు కొడుతుంది. 10రోజుల్లో రూ. 1200కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. దాంతో పాటు బాహుబలి రికార్డుని కూడా బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. 'బాహుబలి 2 రికార్డుని ధురంధర్ 2 అధిగమించింది' అని ఓ నెటిజన్ పోస్ట్ పెట్టారు. దీనిపై బాహుబలి నిర్మాత శోభు యార్లగడ్డ స్పందించారు. 'నేను కూడా ఇటీవల ధురంధర్ 2 చూశా. ఆద్యంతం ఆస్వాదించా. ఈ చిత్రం అన్ని రికార్డులు బద్దలు కొడుతూ.. కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పడం ఆనందంగా ఉంది. చిత్ర బృందానికి అభినందనలు' అని పేర్కొన్నారు.

# సుయోధన సక్సెస్ మీట్



ప్రజ్వలా లైన్ క్రియేషన్స్ బ్యానర్ పై ప్రియదర్శి, ద్రిషిక చందర్ హీరో హీరోయిన్ గా డైలాగ్ కింగ్ సాయికుమార్, సీనియర్ హీరోయిన్ ప్రేమ కీలకపాత్రల్లో నటించిన చిత్రం "సుయోధన". వై ఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని బోసుబాబు నిడుమోలు నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం (ఈ నెల 27న) ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. నిర్మాత బోసుబాబు నిడుమోలు మాట్లాడుతూ సుయోధన చిత్రంతో మొదటి ప్రయత్నంలోనే మా చిత్రానికి మంచి విజయాన్ని అందించారు. మా నెక్స్ మూవీకి ఇంతకంటే పెద్ద బ్లాక్ బస్టర్ కొట్టాలని అనుకుంటున్నాం. ప్రస్తుతం అన్ని ఏరియాల నుంచి రెస్పాన్స్ బాగుంది. ఈ సినిమా చేసిన అనుభవంతో నెక్స్ మరో మంచి చిత్రంతో మీ ముందుకు వస్తాం. అయితే ఈ సారి ఏదైనా పేరున్న సంస్థతో భాగస్వామ్యం అయి సినిమా నిర్మించాలని అనుకుంటున్నాం. ఎంతో కొంత అనుభవం, అవగాహన తెచ్చుకున్న తర్వాత చిత్ర పరిశ్రమలోకి రావాలని కొత్త నిర్మాతలకు నా సలహా. త్వరలోనే మంచి సబ్జెక్ట్ చూసుకుని కొత్త మూవీ అనౌన్స్ చేస్తాం. ఈ సారి మా సంస్థలో రాబోయే సినిమా పక్కా ప్లానింగ్ తో ఉంటుంది. అన్నారు.

# నా కెరీర్ బెస్ట్ ఫిల్మ్ మిరాకిల్





"కుమారి 21ఎఫ్, ఈడో రకం ఆడో రకం, ఓదెల రైల్వే స్టేషన్" వంటి బ్లాక్ బస్టర్స్ నా కెరీర్ లో ఎన్నో ఉన్నప్పటికీ... తాజాగా నేను చేస్తున్న "మిరాకిల్" నా కెరీర్ లో మోస్ట్ మెమరబుల్ మూవీ అవుతుంది. థాంక్స్ టు డైరెక్టర్ ప్రభాస్ నిమ్మల" అని అన్నారు క్రేజీ హీరోయిన్ హెబ్బా పటేల్.

సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై రమేష్ ఎగ్గిడి శ్రీకాంత్ మొగదాసు చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న వినూత్న కథాచిత్రం "మిరాకిల్"లో హెబ్బా పటేల్ హీరోయిన్ గా నటిస్తోంది.. సీనియర్ హీరోలు సురేష్, శ్రీరామ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో రణధీర్ బీసు హీరో. "సత్య గ్యాంగ్, ఫైటర్ శివ" చిత్రాల దర్శకుడు ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం మూడో షెడ్యూల్ హైదరాబాద్ పరిసర గ్రామమైన "కొండమడుగు"లో పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు, యూనిట్ సభ్యులందరి సమక్షంలో ప్రెస్ మీట్ నిర్వహించింది "మిరాకిల్" చిత్ర బృందం. తన కెరీర్ బెస్ట్ ఫిల్మ్ గా "మిరాకిల్" నిలిచిపోతుందని ప్రకటించడం ద్వారా ఈ చిత్రంపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది హీరోయిన్ హెబ్బా పటేల్.

కొండమడుగు గ్రామం నడిబొడ్డున గ్రామ ప్రజలతో కిక్కిరిసిన ఈ మీడియా సమావేశంలో... హీరో శ్రీరామ్, హీరోయిన్ హెబ్బా పటేల్, దర్శకుడు ప్రభాస్ నిమ్మల, చిత్ర కథానాయకుడు రణధీర్ బీసు, ఈ చిత్రంతో ప్రతి నాయకుడిగా పరిచయమవుతున్న నరేష్‌నాయుడు, సినిమాటోగ్రాఫర్ సురేందర్ రెడ్డి, సెకండ్ అండ్ థర్డ్ హీరోయిన్స్ నవ్యశ్రీ, అక్షర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీకాంత్, ఈ చిత్రంలో ఫోరెన్సిక్ ఆఫీసర్ గా నటిస్తున్న సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీతోపాటు... కొండమడుగు గ్రామ పెద్దలు పాల్గొని మాట్లాడారు!

# గూగుల్ మై ఫ్రెండ్ మూవీ సాంగ్స్ లాంఛ్

ప్రణవ్ రావ్ రాణి, ప్రజక్త గైక్వాడ్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "గూగుల్ మై ఫ్రెండ్". ఈ చిత్రాన్ని డాలర్స్ మీడియా అండ్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై దివాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. బహు భాషల్లో పలు హిట్ చిత్రాలతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్న గోవింద్ వరాహ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. "గూగుల్ మై ఫ్రెండ్" సినిమాకు టి. వెంకటేష్ రెడ్డి, బి.ప్రసన్నాంజనేయులు సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగు, మరాఠీ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. దర్శకుల సంఘం అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య, సాయి రాజేశ్, వి సముద్ర, శైలేష్ కొలను, కొండా విజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ చిత్ర సాంగ్స్ లాంఛ్ కార్యక్రమం నిర్వహించారు.

డైరెక్టర్ సాయిరాజేశ్ మాట్లాడుతూ మా దర్శకుల సంఘం సభ్యులు, మా ఆత్మీయులు గోవింద్ డైరెక్ట్ చేస్తున్న గూగుల్ మై ఫ్రెండ్ మూవీ సాంగ్స్, టీజర్ ఇతర కంటెంట్ చూశాం. ఈ కంటెంట్ అంతా ప్రామిసింగ్ గా ఉంది. ఒకేసారి తెలుగు, మరాఠీ భాషల్లో ఆయన ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాకు మంచి రిలీజ్ కుదిరి ప్రొడ్యూసర్ కు డబ్బులు, గోవింద్ గారికి పేరు రావాలని కోరుకుంటున్నా. అన్నారు.






# అనకాపల్లి టీజర్ విడుదల

భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కంద్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మిస్తున్న చిత్రం 'అనకాపల్లి'. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. కంద్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ట జంటగా నటించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కిన ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. 'అనకాపల్లి.. ఇక్కడ మనకు కావాల్సింది దక్కాలంటే.. ఎదుటోడికి మనమంటే భయం ఉండాలి.. భయం లేనోడికి పిడికిలి రుచి చూపించాలి.. అదీ తెలిసినోడికి ఓబీ రుచి చూపించాలి.. అప్పటికీ లొంగకపోతే ఆడి పుర్రె పచ్చడయ్యేలా తూటాల వర్షం కురిపించాలి.. మనకి కావాల్సింది దక్కించుకోవాలి'.. అంటూ మొదలైన ఈ టీజర్‌లో అన్ని రకాల ఎమోషన్స్ చూపించారు.

మాస్ ఆడియెన్స్‌కి నచ్చే యాక్షన్ సీక్వెన్స్, యూత్ మెచ్చే లవ్ ట్రాక్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యే ఎమోషనల్ సీన్స్ ఇలా అన్నీ టీజర్‌లో ఉన్నాయి. ఇక అన్ని వర్గాల ఆడియెన్స్‌ని ఆకట్టుకోబోతోన్నామని ఈ టీజర్‌తో టీం చెప్పకనే చెప్పేసింది. ఈ టీజర్‌లోని యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్, మ్యూజిక్ ఇలా అన్నీ కూడా రా అండ్ రస్టిక్‌గా ఉన్నాయి. ప్రేమ కథ కూడా చాలా కొత్తగా ఉండబోతోన్నట్టు అనిపిస్తోంది. మరి ఈ అనకాపల్లి కథ ఏంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# లీడర్ యాక్షన్ ట్రైలర్ రిలీజ్



లెజెండ్ శరవణన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "లీడర్". ఈ చిత్రాన్ని లెజెండ్ శరవణ స్టోర్స్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. దర్శకుడు ఆర్ ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో పాయల్ రాజ్ పుత్ హీరోయిన్ గా నటిస్తోంది. "లీడర్" సినిమా ఏప్రిల్ 3న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇప్పటికీ రిలీజ్ చేసిన ఈ చిత్ర టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు ఈ సినిమా నుంచి యాక్షన్ ట్రైలర్ విడుదల చేశారు. "లీడర్" మూవీ యాక్షన్ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే ట్రైన్ లో జరిగే ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ తో ఈ యాక్షన్ ట్రైలర్ ప్రారంభమవుతుంది. 'ఈ ప్రపంచంలో ఏ సహాయం దేవుడు నేరుగా చేయడు, మనుషుల మూలంగానే అన్ని మంచి పనులు జరుగుతాయి, మనం వాళ్లనే నమ్మాలి...' అనే డైలాగ్ కథానాయకుడి ఆలోచనను, దృక్పథాన్ని తెలియజేస్తుంది. ట్రైన్ లో, పోర్ట్ ఏరియాలో, ఫారెస్ట్ లో జరిగే హై వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఈ సినిమాలోని గ్రాండియర్ మేకింగ్ ను చూపిస్తున్నాయి. మెయిన్ క్యారెక్టర్స్, ఆ పాత్రల రియాక్షన్స్ ను గ్లింప్స్ లా చూపించారు. భారీ యాక్షన్ సీక్వెన్సులను ఆకట్టుకునేలా పర్ ఫార్మ్ చేశారు హీరో లెజెండ్ శరవణన్. ట్రైలర్ చివరలో వచ్చిన తండ్రీ, కూతురు ఎమోషనల్ సీన్ హార్ట్ టచింగ్ గా ఉంది. భారీ యాక్షన్, సెంటిమెంట్ తో పాటు అన్ని కమర్షియల్ హంగులతో "లీడర్" సినిమా ప్రేక్షకుల్ని థియేటర్స్ లో అలరించనున్నట్లు ఈ యాక్షన్ ట్రైలర్ తో తెలుస్తోంది.

# డాన్ బాస్కో ఫస్ట్ లుక్ రిలీజ్



ఎమర్జింగ్ ప్రొడక్షన్ హౌస్ రాధా కృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్, విదేశాల్లో అలాగే తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలను విజయవంతంగా డిస్ట్రిబ్యూట్ చేసి తనదైన గుర్తింపు తెచ్చుకున్న సంస్థ రాధాకృష్ణ ప్రొడక్షన్ హౌస్ ఇప్పుడు కామెడీ ఎంటర్‌టైనర్ 'డాన్ బోస్కో' సినిమాను రూపొందిస్తోంది. వెంకట్ ఉప్పుటూరి నిర్మాత. యంగ్ హీరో రుష్య దత్త ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకంది. జైలర్, నా సామి రంగ సినిమాలతో గుర్తింపు పొందిన అందాల నటి మిర్నా మీనన్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. శనివారం మేకర్స్ ఈ సినిమా ఫస్ట్ లుక్‌తో పాటు ఒక ముఖ్యమైన అప్‌డేట్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో రుష్య దత్త చాలా స్టైలిష్‌గా కనిపిస్తూ, ఒక చేతిలో కటానా లాంటి కత్తిని పట్టుకుని, మరో చేతితో కాలర్‌ను పైకెత్తుతూ బోల్డ్ పోజ్‌లో కనిపిస్తున్నారు

ఫస్ట్ లుక్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'ప్రతి రీయూనియన్ జ్ఞాపకాల కోసమే కాదు.. కొన్ని విముక్తి (రిడెంప్షన్) కోసం కూడా ఉంటాయి' అనే క్యాప్షన్ మరింత ఎగ్జైట్‌మెంట్‌ను క్రియేట్ చేస్తున్నాయి. ఇందులో మురళీ శర్మ ప్రిన్సిపాల్ విశ్వనాథ్ పాత్రలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మిర్నా మీనన్ లెక్చరర్ సుమతి పాత్రలో కనిపించనుంది. మౌనిక, రాజ్‌కుమార్ కాసిరెడ్డి, విష్ణు ఓయ్ తదితరులు కూడా ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. కచ్చితంగా ఈ మూవీ మంచి ఎంటర్‌టైనర్‌గా మెప్పించనుందనే హామీ కలుగుతోంది.

# డెకాయిట్ నుంచి చిచ్చుబుడ్డి సాంగ్

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ ఏప్రిల్ 10న థియేటర్లలోకి రాబోతున్న పాన్‌ఇండియా యాక్షన్‌రొమాంటిక్ థ్రిల్లర్ 'డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో శేష్ తొలిసారిగా మాస్, రగ్గడ్ పాత్రలో కనిపించనున్నారు. ప్రోమోలు, ఫస్ట్ సింగిల్ 'రుబారూ' ఒక రగ్గడ్ హీరోని ప్రజెంట్ చేశాయి. ఈ రోజు మేకర్స్ ఈ సినిమా సెకండ్ సింగిల్ 'చిచ్చుబుడ్డి'ని విడుదల చేశారు. ఇది శేష్ క్యారెక్టర్ సరికొత్త కోణాన్ని చూపిస్తోంది. 'చిచ్చుబుడ్డి' పాట సినిమా మూడ్‌ను పూర్తిగా మార్చేస్తుంది. ఇందులో అడివి శేష్ తొలిసారిగా తెరపై డ్యాన్స్ చేస్తూ హైఎనర్జీ అవతార్‌లో అదరగొట్టారు.



# నేనేదో అనుకున్నా..





వివాహం అంటే సింపుల్‌గా, సైలెంట్‌గా అయిపోవాలి.. అత్యంత ఆత్మీయుల మధ్యలో ఈ తంతు పూర్తయిపోవాలని ఒకప్పుడు అనుకునేదాన్ని. కానీ, ఇక్కడ మా ప్రేమ మా మనసుల్ని మాత్రమే కాదు, రెండు కుటుంబాల్ని కలిపింది. వారి ఆచారాలు, సాంప్రదాయాలు, ప్రేమానురాగాల మధ్య సాదాసీదాగా కంటే భిన్నంగా, ప్రత్యేకంగా వివాహం జరిగింది.

**పెళ్లంటే ఏంటి?**

అయినా కూడా నావరకు ఈ పెళ్లంటే ఏంటి? అని పదేపదే ఆలోచిస్తూనే ఉన్నాను. ఇది కేవలం ఒక ఆర్భాటం కాదు, ప్రపంచమంతా చూసేలా జీవితంలో ఒకసారి చేసుకునే వేడుక మాత్రమే కాదు, ఇది మన అంతర్గతంగా జరిగే ఒక అద్భుత అనుభవం. స్త్రీ, పురుష శక్తుల కలయిక.. శివుడు, శక్తి (అమ్మవారు) మనలోనూ, మన మధ్యలోనూ ఉన్న అనుభూతి. కొన్నిసార్లు బయట శబ్దాలు నా గొంతుకంటే పెద్దగా అనిపించాయి.



**తెలియని ప్రశాంతత**

కానీ, అతడిని చూసిన ప్రతిసారి ఏదో తెలియని ప్రశాంతత. సడన్‌గా ఆ శబ్ధం వినిపించకపోయేది. నేను చేయగలను అనుకున్నాను. అతడిని నా భాగస్వామిగా ఎంచుకుంటున్నాను అని నాకు నేను మరోసారి చెప్పుకున్నప్పుడు మనసు శాంతించింది. ఇద్దరం కలిసి నడుద్దాం.. అలాగే ఒకరికొకరం ఎదగడానికి అవకాశం ఇద్దాం. మన మధ్యలోని అనుబంధాన్ని కొనసాగిద్దాం.. ఇదే నాకు అన్నింటికన్నా ఎంతో ముఖ్యమైనది.



**పెళ్లి సులభంగా జరగలేదు**

సమయం వచ్చింది కాబట్టి మా పెళ్లి జరగలేదు, నేను సిద్ధంగా ఉన్నాను కాబట్టే ఈ వేడుక జరిగింది. నేను ఊహించినంత సులభంగా ఈ పెళ్లి జరగలేదు. కానీ, ఎంతో నిజాయితీగా, అందంగా, అర్థవంతంగా వివాహం జరిగింది అని రాసుకొచ్చింది. ఇది చూసిన అభిమానులు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తెలుగు బిగ్‌బాస్ మూడో సీజన్‌లో పాల్గొన్న పునర్నవి.. ఉయ్యాల జంపాల, పిట్టగోడ, సైకిల్ వంటి పలు చిత్రాల్లో నటించింది.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.